ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 150

విజయవాడ, డిసెంబరు 2, 1974 సోమవారం

6 పేజీలు
25 పైసలు

123208

దేశంలో 75 లక్షల మంది అంధులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—ఇండియాలో 75 లక్షల మంది అంధులు వున్నారు. అయిదేళ్ళలోపు వయస్సుగల పిల్లలలో అంధత్వానికి పుష్టికరమైన ఆహారలోపమే ప్రధాన కారణం. భారత వైద్య పరిశోధన మండలి జరిపిన తాజాసర్వేలో ఈ వివరాలు వెల్లడైనాయి. వయస్సు పెరిగినకొలదీ అంధుల సంఖ్య కూడా పెరుగుతున్నది. అరవై సంవత్సరాల పైబడి వయస్సుగల ప్రతి వెయ్యిమంది భారతీయులలో దాదాపు 160మంది పూర్తి గ్రుడ్డివారుగా వున్నారు.

ampro గ్లూకోస్

తింటే దాలు శక్తిని పెంచే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే దాలు నోరూరించే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విటమిన్లన్నింటికి మారుపేరే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad.

ఇండియా, తూర్పుజర్మనీల మధ్య విస్తృత సహకారానికి అవకాశాలు

జాయింట్ కమిషన్ ఏర్పాటుకు ఉభయదేశాల అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— ఇండియా, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌లు నేడు జాయింట్ కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి నిశ్చయించాయి. ఉభయ దేశాలమధ్య మొత్తం ఆర్థిక విషయాలలో సహకారాన్ని పెంపొందించడం ఈ నూతన సంస్థ ఆశయం.

ఈ మేరకు కుదిరిన ఒప్పందంపై నేడిక్కడ ఇండియా తరపున విదేశ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ బిసిన్‌పాల్ దాసు, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ తరపున స్టేట్ కమిషన్ కార్యదర్శి డాక్టర్ కొరవ గ్రుడెన్ హీడ్ సంతకాలు చేశారు. ఈ సంతకాల ఉత్సవం ఉభయ దేశాల ప్రధానుల సమక్షంలో జరిగింది.

విదేశాంతో కలిసి ఇండియా ఏర్పాటు చేసిన జాయింట్ కమిషన్‌లో ఇండో—జి. డి. ఆర్. సంస్థ పదునాల్గవది. ఇందు పరిశ్రమలు, వాణిజ్యం, వ్యవసాయం, నౌకా వాణిజ్యం, ఆర్థిక రంగంలో ఉభయపక్షాలు తమ శక్తి ప్రదర్శించిన ఇతర అంశాలు ఈ నూతన సంస్థ పర్యవేక్షణలోకి వస్తాయి.

ఇతర తూర్పు యూరోపియన్ దేశాలు అన్నింటితో ఇండియా ఇదివరకే ఇట్టి కమిషన్‌లను ఏర్పాటుచేసికొన్నది. తూర్పు యూరప్‌లో ఇండియాతో ఇట్టి సంస్థను ఏర్పరించుకొన్న చివరి దేశం జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్.

శ్రీ సేండర్మన్ వివరణ

దక్షిణ ఆసియాకు ఉపఖండానికి సంబంధించిన క్లిష్టమైన సమస్యలను మరింతగా అవగాహన చేసికొనడానికి భారత నాయకులతో తాము జరిపిన సుహృద్భావ పూర్వకమైన చర్చలు దోహదం చేసినట్టు వెస్ట్ జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ హాన్స్ జేండర్మన్ నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడినుంచి బయలుదేరి ఆగ్రా వెళ్ళేముందు జి. డి. ఆర్. నాయకుడు శ్రీ సేండర్మన్ ఢిల్లీ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉభయ దేశాల మధ్య ఆర్థిక, విద్య, వైజ్ఞానిక శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక రంగాలలో దీర్ఘకాలిక ప్రాతిపదికపై సహకారాన్ని నెరపుకోవడానికి తమరాకవల్ల దృఢమైన పునాదులు పడినవని అభిప్రాయపడినారు.

ఉభయ దేశాలమధ్య సహకారాభివృద్ధికి జాయింట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి జరిగిన ఒప్పందాన్ని దృష్టిలో వుంచుకొని తూర్పు జర్మన్ ప్రధాని ఇట్టి ప్రకటన చేశారు.

ఉభయ దేశాల మధ్య సంబంధాలను పెంపొందించుకొనడానికి ఈ ఒడంబడికతో విస్తృతావకాశాలు కలిగినవని శ్రీ సేండర్మన్ పేర్కొన్నారు.

ఇండియా అవలంబిస్తున్న శాంతికాముక విధానాలు విజయవంతం అయ్యేటట్టు చూడడంలో సరిత సమర్థంగా తోడ్పడడానికి తాము జరిపిన చర్చలు దోహదం కాగలవని ఆయన సూచించారు.

తూర్పు జర్మన్ నాయకునికి ఇక్కడ ఘనమైన విందులు చెప్పారు.

శ్రీ సేండర్మన్ మాట్లాడుతూ, తాము స్వదేశానికి సద్భావంతో తిరిగి వెడుతున్నామని, ఇండియాలో తమ దేశంపట్ల అదరాభిమానాలు చూపుతున్నట్టు తాము గుర్తించామని తెలిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధార్, మరికొందరు కేంద్రమంత్రులు, దౌత్యప్రతినిధులు విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ సేండర్మన్ ఇక్కడినుంచి బి ఏ, ఎఫ్. ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్ళేముందు తనకు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

లోకం తీరు

"చక్కెర ఎక్కువగా వాడితే రోగ నిరోధక శక్తి క్షీణిస్తుందట!"

అవునండి పిన్నిగారూ! మీ కార్డు కూడా మారు ఇచ్చేయండి!"

కావేరీ వ్యాలీ అథారిటీ ఏర్పాటు

బెంగుళూరు, డిసెంబర్ 1 — కొత్తగా ఏర్పడిన కావేరీ వ్యాలీఅథారిటీ, కావేరీ జలాలపై కర్ణాటకకుగల హక్కులపరిరక్షించగలదన్న ఆశను ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ వ్యక్తంచేశారు.

ఇటీవల జరిగిన కర్ణాటక, కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

శ్రీ భక్తవత్సలంతో శ్రీ కరుణానిధి చర్చలు

మద్రాసు, డిసెంబరు 1 —తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి నేటి ఉదయం మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంతో నేటి ఉదయం చర్చలు జరిపారు. కావేరీ జలాల వాటా సమస్యపై ఇటీవల ఢిల్లీలో జరిగిన చర్చల వివరాలు ఈ సమావేశంలో ప్రస్తావించారు.

ప్రముఖ స్వాతంత్ర్యయోధురాలు సుచేతా కృపలానీ మరణం

శ్రీమతి గాంధితోసహా పలువురి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, డిసెంబరు 1 — ప్రముఖ స్వాతంత్ర్యయోధురాలు, మాజీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ నేటి ఉదయం 6.20 గంటలకు గుండెపోటువచ్చి ఇక్కడ కనిపోయారు.

ఆమె వయస్సు 67 సంవత్సరాలు.

రొమ్ములో తీవ్రమైన నొప్పి రావటం వల్ల ఆమెను ఇక్కడ అఖిలభారత వైద్య శాస్త్ర సంస్థలో చేర్చారు. ఆ సంస్థలో చేర్చిన సుమారు నాలుగు గంటలకు ఆమె మృతి చెందారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఆమె నివాస భవనానికి వెళ్ళి ఆచార్య కృపలానీకి తమ సానుభూతిని తెలియజేశారు.

శ్రీమతి కృపలాని కనిపోయినప్పుడు ఆమెవద్ద ఆమె సోదరులలో ఒకరు, సోదరి వున్నారు.

"ప్రజ్ఞావంతురాలైన మహిళ"

శ్రీమతి సుచేతా కృపలాని "ఆధునిక భారతదేశంలో ప్రజ్ఞావంతురాలైన మహిళ" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ సంతాప సందేశంలో వర్ణించారు.

శ్రీమతి కృపలాని మరణవార్త విని దిగ్భ్రాంతి చెందాను. ఎంతో విచారం కలిగింది

ఆధునిక భారతదేశంలో ప్రజ్ఞావంతురాలైనమహిళలలో ఆమె ఒకరు. పరిపాలనా దక్షురాలుగా, అర్థనైజడుగా జాతి జీవనంలో ఆమె చెరగని ముద్రవేశారని శ్రీమతి గాంధి తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆచార్య కృపలానికి తమ సానుభూతి తెలియజేశారు.

శ్రీ బలరాజ్ మధోక్ సంతాపం

శ్రీమతి సుచేతా కృపలానీ మృతివల్ల దేశం గొప్ప దేశభక్తురాలని, గొప్పమహిళను కోల్పోయిందనీ భారతీయ లోక్‌దళ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ శ్రీమతి కృపలానీ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

భారతీయ లోక్‌దళ్ వార్కింగ్ కమిటీ నేడిక్కడ సమావేశమై శ్రీమతి కృపలానీ మృతివల్ల సంతాపం తెలియజేసింది.

"ధైర్య సాహసాలుగల స్వాతంత్ర్యయోధురాలు"

శ్రీమతి కృపలానీ సాహసంగల స్వాతంత్ర్యయోధురాలని ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తమ సంతాప సందేశంలో వర్ణించారు.

ఆమె మృతివల్ల దేశం గొప్ప దేశభక్తురాలుని, నాయకురాలని కోల్పోయిందని, దేశానికి తీవ్రనష్టమని శ్రీ చెన్నారెడ్డి తమ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ కరుణానిధి

శ్రీమతి సుచేతా కృపలానీ మృతివల్ల తమ గాఢసంతాపాన్ని తెలియజేస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి మద్రాసునుంచి ఒక టెలిగ్రామ్ పంపించారు.

శ్రీ బహుగుణ శ్రద్ధాంజలి

శ్రీమతి కృపలానీ అకాల మరణం పట్ల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ తమ గాఢసంతాపాన్ని తెలియజేశారు.

బొంబాయినుంచి శ్రీ బహుగుణ టెలిఫోన్‌లో తమ సంతాపాన్ని తెలియజేశారు.

శ్రీ సి. బి. గుప్తా

భారత స్వాతంత్ర్య పోరాటంలో శ్రీమతి కృపలానీ చేసిన త్యాగాలు ఎల్లకాలం స్మృతిలో వుంటాయని మాజీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ సి. బి. గుప్తా లక్నోలో తమ సంతాప సందేశంలో తెలియజేశారు. ఆమె లేని లోటు తీర్చడానికి చాలాకాలం పడుతుందని ఆయన అన్నారు.

శ్రీ వాంఛూ శ్రద్ధాంజలి

త్రివేంద్రం, డిసెంబరు 1— శ్రీమతి కృపలానీ మృతివల్ల కేరళ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. వాంఛూ తమ సంతాపం తెలియజేస్తూ ఆదార్య కృపలానీకి ఒక సందేశం పంపించారు.

జనసంఘం కార్యవర్గం సంతాపం

జమ్మూ, డిసెంబర్ 1— శ్రీమతి కృపలానీ మృతివల్ల జనసంఘం కేంద్ర కార్యవర్గం నేడు తన గాఢ సంతాపాన్ని తెలియజేసింది.

శ్రీ వెంగళరావు నివాళులు

హైదరాబాద్, డిసెంబర్ 1 — మాజీ

(మిగతా 3 వ పేజీలో)

అడవుల అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత: శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 1— అటవీ సంపదను ఉపయోగంలోకి తీసుకురావడానికి, పెద్ద ఎత్తున తోటల పెంపకాన్ని చేపట్టడానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం సుముఖంగావుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు చెప్పారు.

నగరానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలోవున్న పట్టంచెరువువద్ద సోపాన్ సంస్థకు శంకుస్థాపన ఉత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు. ముడి సరుకుగా అటవీ సంపదను ఉపయోగించే కాగితం మిల్లుకు, ఇతర పరిశ్రమలకు కొంత స్థలాన్ని కేటాయించాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి ఆ సంస్థ భవనాలకు శంకుస్థాపన చేశారు. కాగితం ఉత్పత్తికి అవసరమైన ముడిసరకు చెట్టుదుంపల పెంపకానికి సిరిపూర్ కాగితం మిల్లు, రాజమండ్రి కాగితం మిల్లు ధనం పెట్టుబడి పెట్టగలవని ఆయన అన్నారు. అటువంటి చర్యవల్ల అటవీశాఖ బరువు బాధ్యతలు తగ్గగలవని శ్రీ జనారెడ్డి అన్నారు.

పార్టికిల్ బోర్డు ఉత్పత్తికి సోపాన్ సంస్థ ఉద్దేశించినట్టది. ఈబోర్డును డైనింగ్ టేబుల్, తలుపులు, ఇతర అలంకరణలకు అగ్ని నిరోధక కలపగా ఉపయోగపడుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ—తమ స్వార్థ ఖర్చుతో తోటల పెంపకానికి కొన్ని భూములు వారికి ఇచ్చినప్పుడు, కలప, ఎడుగు ముడిసరుకుగా ఉపయోగించే వారినుంచి ప్రభుత్వం రాయల్టీలు వసూలు చేస్తుందని చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో సోడాయాష్ ఫ్యాక్టరీ

శ్రీకాకుళంజిల్లాలో సోడాయాష్ ఫ్యాక్టరీ, భద్రావలంవద్ద కాగితం ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

తమకు కేటాయించిన మొత్తం ధనాన్ని ఖర్చుచేసిన తరువాత, ఇంకా మొత్తాలను అడగవలసందని పరిశ్రమల అభివృద్ధిశాఖ అధికారులను ఆయన కోరారు. ఆర్థిక విషయాలను గురించి ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. చట్బ్రూత వతకం కింద వచ్చిన గ్రాంటులనుంచి ప్రణాళికేతరంగా కేటాయించిన 450 లక్షల రూపాయలనూ, పరిశ్రమలశాఖకు ఈ సంవత్సరం పెద్దమొత్తంలో ధనం ప్రభుత్వం ఎథమ ప్రాధాన్యం కేటాయించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి వాతావరణం చాలా అనుకూలంగా ఉందని, శ్రీ వెంగళరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జనారెడ్డి కూడా చెప్పారు.

పక్కన ఇతర రాష్ట్రాలలో మాదిరిగా కాకుండా మన రాష్ట్రంలో రాజకీయ సుస్థిరత ఉన్నదని శ్రీ జనారెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెండు విభజన ఆందోళనలతో సహా పెక్కు ఆందోళనలవల్ల రాష్ట్ర పురోభివృద్ధి కుంటుపడినందుకు ఆయన విచారం వ్యక్తంచేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్య

కొంతమంది విద్యార్థుల ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనను గురించి ప్రస్తావించి, ఉక్కు ఫ్యాక్టరీ తప్పనిసరిగా వస్తుందని అందుకోసం ఎవరు ఆందోళన చేయవలసిన అవసరం లేదని శ్రీ జనారెడ్డి చెప్పారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తాలు ఆహారోత్పత్తికి కేటాయించడంవల్ల ఉక్కు ఫ్యాక్టరీకు ఎక్కువ మొత్తాలు కేటాయించడానికి వీలు కాలేదని మంత్రి చెప్పారు

విద్యుచ్ఛక్తి బోర్డుకు సలహా

మిగిలిన సిబ్బందిని ఇతర ప్రభుత్వ శాఖలలో నియమించడంద్వారా నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవాలని పరిశ్రమల శాఖ మంత్రి విద్యుచ్ఛక్తి బోర్డుకు సలహా ఇచ్చారు. చిన్న పరిశ్రమలదారుల నుంచి "స్వల్పంద ఋణాలు" వసూలుచేసే పద్ధతిని రద్దుచేయాలని ఆయన గట్టిగా కోరారు. విద్యుచ్ఛక్తి బోర్డు ప్రస్తుతం విద్యుచ్ఛక్తి ఉపయోగించే ప్రతి పరిశ్రమ నుంచి ఋణాలు వసూలుచేస్తున్నది.

ఉద్యోగాలకుకాక పరిశ్రమలు స్థాపించవలసిందని భాగ్యవంతులైన పారిశ్రామికవేత్తలను శ్రీ జనారెడ్డి కోరారు. కంట్రాక్టర్లు, భూస్వాములు పరిశ్రమలు ప్రారంభించడంవల్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. రత్నం, తమ సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని, సాధించిన విజయాలను వివరించారు.

అడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి ఎస్. రావు అటవీశాఖకు స్వేచ్ఛ ఉండాలని వాదించారు. అడవుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటుచేస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం రాకుండా ఆర్థిక సంస్థలనుంచి ఋణాలు సంపాదించి, తోటల పెంపకం కార్యక్రమం చేపట్టగలమని అయన చెప్పారు

మణిపూర్‌లో కాంగ్రెసు మంత్రుల రాజీనామా

మైజా ప్రభుత్వంనుంచి మద్దతు ఉపసంహరణ

ఇంఫాల్, డిసెంబర్ 1—మణిపూర్‌లో మైజా మంత్రివర్గంనుంచి నలుగురు కాంగ్రెసు మంత్రులు నేటి ఉదయం రాజీనామా చేయడంతో రాష్ట్రంలో కొత్త రాజకీయసంక్షోభం ఏర్పడింది.

రాజీనామాచేసిన నలుగురు మంత్రులలో శ్రీ టి. కులెంగ్‌పాలో ఒకరు. ఈయన క్యాబినెట్ హోదాగల మంత్రి. మిగిలిన ముగ్గురు సహాయ మంత్రులు. వారి పేర్లు ఇవి: శ్రీ బోర్కతార్‌శర్మ, శ్రీ గుల్కో హోవోహా, శ్రీ ఎస్. వీరమణిసింగ్.

ఈ మంత్రులు తమ రాజీనామాలను ప్రకటించిన వెంటనే కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీ నాయకుడు శ్రీ ఆర్. కె. దోరేంద్ర సింగ్ శ్రీ మైజా నాయకత్వాన గల ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంటు మంత్రివర్గం నుంచి తమ పార్టీ సమర్థనను ఉపసంహరించుకున్నట్టు ప్రకటించారు.

తమ పార్టీ మణిపూరు పీపుల్స్‌పార్టీతో కలిసి కొత్త ఫ్రంటును ఏర్పాటుచేయగలదని, అది డెమొక్రాటిక్ రెవల్యూషనరీ పార్టీగా వ్యవహరించగలదని. అసెంబ్లీలో ఈకొత్త పార్టీకి పూర్తి మెజారిటీ వుండగలదని శ్రీ సింగ్ చెప్పారు.

నాలు మాసాలక్రితం మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన శ్రీ మైజా ఇప్పటికీ అసెంబ్లీలో తమకు పూర్తి మెజారిటీ కలదని ప్రకటించారు.

కొత్తమంత్రుల నియామకం సమస్యపై కాంగ్రెసులు, ముఖ్యమంత్రికిమధ్య విభేదాల కారణంగా రాష్ట్రంలో కొత్త రాజకీయ సంక్షోభం తలయెత్తినట్టు అభిప్రాయపడుతున్నారు.

మంత్రులుగా నియామకానికి శ్రీ దోరి శ్రీ నీలమణి సింగ్, శ్రీ రిషాంగ్ కైషింగ్, శ్రీ హాల్కోమాంగల పేర్లను కాంగ్రెసు అధిష్ఠానవర్గం సూచించింది ఇందులో మొదటి ఇద్దరిని క్యాబినెట్ మంత్రులుగా నియమించాలని కూడా కాంగ్రెసు పార్టీ కోరింది

కొల్హాపూర్‌లో శ్రీ చవాన్ కారుపై ప్రదర్శకుల రాళ్ళు

బంద్ సందర్భంగా పట్టణంలో దౌర్జన్యకాండ

కొల్హాపూర్, డిసెంబరు 1— ఇక్కడి బాగల్ చౌక్ వద్ద కోయాత్రిప్తమైన ప్రదర్శకులు నేటి మధ్యాహ్నం పీడీకాంగ్ శాఖ మంత్రి శ్రీ చవాన్, అయన బృందం వెడుతున్న కారుపై రాళ్ళు విసిరారు. దీనితో కొల్హాపూర్‌లో ఒక రోజు బంద్‌కు అయిదు ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు హింసాత్మకం దాల్చింది.

సి. పి. ఐ., సి. పి. ఎం, సోషలిస్టుపార్టీ, పి. డబ్ల్యు. సి., లాల్‌నిశాన్ గ్రూప్‌లతో కూడిన సంఘర్షణ సమితి ప్రదర్శనను నిర్వహించింది.

ప్రదర్శకులు చవాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు నల్లజండాలు ప్రదర్శనలో కూడా జరిగింది. వెంటనే రాళ్ళదుడ్డుకు ప్రారంభమైంది. ఒక రాయి చవాన్ కారుకు తగిలింది. అయితే, ఏ నష్టం జరగకుండా వారు తప్పించుకోగలిగింది.

తమ పక్షగల ప్రైవేటు కరపత్రాలలో రాళ్ళు విసిరినట్టు అనుమానించి పోలీసు దళం పోలీసులు, ఎస్ ఆర్ పి. ప్లాటూన్ మిలటరీ యత్నం చేశారు.

రాళ్ళదెబ్బలకు పాత్రికేయులను తీసుకు వెడుతున్న రెండు కారులు గురయ్యాయి. వాటిలో ఒకదానికి ముందు అద్దం బ్రద్దలయ్యింది.

రాళ్ళు విసురుతున్న గుంపును చెదరగొట్టేందుకు మధ్యాహ్నం 1.40 గంటలకు పార్వతి చిత్రమందిర్‌వద్ద బాష్పవాయువు తూటాలు ప్రయోగించినట్లు కూడా చెబుతున్నది.

కొల్హాపూర్ ఇంజనీరింగ్ అసోసియేషన్ రజతోత్సవాల సందర్భంగా ప్రసంగించేందుకు శ్రీ చవాన్ ఇక్కడకు వచ్చారు.

తొలుత సంఘర్ష సమితి నిర్వహించిన ప్రదర్శనపై కొందరు రాళ్ళు చేయడంతో, ప్రదర్శకులు కూడా తిరిగి రాళ్ళు విసిరారు. అలంకరించిన ముఖద్వారాలున్న ఫిటీ ఆర్ట్ కూడా గుంపు రాళ్ళు విసిరింది.

పోలీసులు పిరికి చెదరగొట్టేందుకు ప్రయత్నించారు.

ఇది ఇలా వుండగా కొల్హాపూర్ బంద్ పూర్తిగా జరిగింది.

తరచు ధరలు, పెరిగిన స్థంభనను నిరసిస్తూ ఈ బంద్ జరిగింది.

గంగా - కావేరి పథకానికి శ్రీ కరుణానిధి సుముఖత

మద్రాసు, డిసెంబర్ 1—గంగానదిలో కావేరిని కలిపే పథకంపట్ల తమకెంతో సుముఖత అని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సుముఖత వ్యక్తం చేశారు.

ఈ పథకం అమలుకు కొన్ని వేల కోట్ల వ్యయమవుతుందని, కనీసం 50 సంవత్సరాలయినా పడుతుందని, అందువల్ల కావేరీ కన్నా సనదని. అంతర్రాష్ట్ర గోదావరిని పథకం వారీ కలిపే పథకం చేపట్టడం మంచిదని అయన సూచించారు.

తూర్పుజర్మనీ ప్రధాని హైదరాబాద్ ఆగమనం

విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 1— తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి శ్రీ హాన్స్ సింధర్మన్ రెండు రోజుల అధికార పర్యటనకు గాను నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడకు వచ్చారు.

విమానంనుంచి దిగగానే ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆయన సతీమణికి ముఖ్యమంత్రి సతీమణి పూలహారాలు వేసి స్వాగతం చెప్పారు.

ఇండియా, తూర్పు జర్మనీ వైజ్ఞానికాలను ఉపయోగించుకుంటూ, రాష్ట్ర మంత్రులతో సహా పెద్ద సంఖ్యలో అధికారులు, అనధికారులు, లెజిస్లేటర్లు, సి. పి. ఐ తో సహా వివిధ రాజకీయ పక్షాల నాయకులు ప్రధాని మంత్రి శ్రీ సింధర్మన్‌కి స్వాగతం చెప్పారు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, సైనిక, పౌర ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి, శ్రీ సేండర్మన్‌కు పరిచయం చేశారు. అనంతరం అయన సైనిక వందనం స్వీకరించారు.

ఆ తరువాత, విమానాశ్రయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పత్రికా మంత్రులు, అధికారులను ప్రధాన మంత్రికి పరిచయం చేశారు.

ముఖ్యమంత్రి అధికారులతో కలిసి శ్రీ సేండర్మన్ రాజభవన్‌కు బయలుదేరి వెళ్ళారు. రేపు మధ్యాహ్నం ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళేలోగా శ్రీ సేండర్మన్, హుసేన్‌సాగర్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌ను సందర్శిస్తారు.

జాతీయ స్కౌట్స్, గైడ్స్ వారోత్సవాలు

విద్యామంత్రిచే ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 1— ఇక్కడి భారత స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర స్థాయి కేంద్ర కార్యాలయంలో, జాతీయ స్కౌట్స్, గైడ్స్ వారోత్సవాలను విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు ప్రారంభించారు.

సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ, స్కౌట్ ఉద్యమం అన్ని విద్యాసంస్థలను వ్యాపింపచేయడంవల్ల విలువ వ్యక్తం చేశారు. స్కౌట్ ఉద్యమ వ్యాప్తిలోను, రాష్ట్ర సంఘానికి ఆర్థిక సహాయం సమకూర్చడంలోను తాము శాయశక్తులా కృషి చేయగలమని శ్రీ కృష్ణారావు హామీ ఇచ్చారు

అంతకుముందు రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడింగ్ కమిషనరు శ్రీ వి కె. పద్మనాభం స్వాగతం పలికారు. సంయుక్త కార్యదర్శి శ్రీ జి.వి. రామారావు వందన సమర్పణ చేశారు.

నిర్యాణం

జ. 26-11-71 తేదీ (మంగళవారం)
మండవ పుణ్యావతమ్మ
స్వర్గస్థులైనారు. జ. 10-12-74 వ తేదీన వెళ్ళిపోయి మొట్టలో మా స్వగ్రామమందు జరుగును. వారి చరిత్రమరువదగినది.

ఇట్లు,
భర్త : మండవ వెంకట బసవ కుటుంబరావు (సర్పంచి, మొవ్వ)
సమీపము : రామకృష్ణ, (డైయింగు లిమిటెడు)

ప్రధాన పత్రికా కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ సైనిక, పౌర ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి, శ్రీ సేండర్మన్‌కు పరిచయం చేశారు. అనంతరం అయన సైనిక వందనం స్వీకరించారు.

హైదరాబాద్‌చే ఏడు వికెట్లకు 202 పరుగులు

తొలి ఇన్నింగ్స్‌లో 99 పరుగుల ఆధిక్యత: ఆంధ్రజట్టు 183 పరుగులకు ఆలౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 1— ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ పోటీలో హైదరాబాద్ జట్టు నేడు అట ముగిసే సమయానికి రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్సులో వున్న 99 పరుగుల ఆధిక్యతతో కలిపి, ఇప్పుడు హైదరాబాద్‌కు 301 పరుగులు చేసినట్టవుతుంది

త్వరత్వరగా స్కోరుచేసే ఉద్దేశంతో హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించి 120 నిమిషాలలో ఈ 201 పరుగులు చేసింది. రేపు ఉదయం జయసింహ డిక్లేర్ చేసి తన ప్రత్యర్థులైన ఆంధ్ర జట్టుపై విజయం సాధించడానికి ప్రయత్నిస్తారు.

183 పరుగులకు ఆంధ్ర ఆలౌట్

ఎడవ వికెట్‌కు కె. శంకర్, ఆర్.వి.వి. కె. ప్రసాద్ కలసి 53 నిమిషాలలో 66 పరుగులుచేసి ఆంధ్రజట్టుకు ఫాలో ఆన్ తప్పించారు. ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకు టీ విరామ సమయానికి 35 నిముషాల ముందు ఆలౌట్ అయింది.

నిన్న మొదటి రోజున ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 42 పరుగులు చేసిన ఆంధ్ర జట్టు, నేడు లంచ్ వేళకు 0 పరుగులకే ఆరు వికెట్లు నష్టపోయింది. అప్పటికి శంకర్ 16 పరుగులతోను ఆర్. పి. వి. కె ప్రసాద్ రెండు పరుగులతోను ఆడుతున్నారు. కెప్టెన్ వి. రామప్రసాద్ 33 పరుగులతో బయటయ్యారు.

లంచ్ తరువాత విరువుడు చక్కగా స్కోరుచేసి ఫాలో ఆన్ తప్పించడమేకాక స్కోరును గౌరవప్రదమైనస్థాయికి తీసుకు వెళ్ళారు. ఆర్. వి. వి. కె. ప్రసాద్ 33 పరుగులుచేసి నాసీర్ మెహతా బౌలింగ్‌లో జయసింహ బంతి పట్టుకోగా బౌటయ్యారు.

ఆ తర్వాత చివరి వికెట్‌కు వి. ఎ. జి. సి. ఎర్రతోకలిసి శంకర్ 27 పరుగులు సాధించాడు. స్కోరు 183 వుండగా, వర్మ బౌటయ్యాడు. శంకర్ 61 పరుగులతో నాట్‌కౌటుగా మిగిలిపోయాడు.

మొదటి ఇన్నింగ్స్‌లో హైదరాబాదుకు 99 పరుగుల ఆధిక్యత లభించింది.

ఈ మ్యాచ్‌లో బోనస్ పాయింట్లతో సహా తొమ్మిది పాయింట్లు సాధించాలనే లక్ష్యంతో ఆడుతున్న హైదరాబాదు జట్టు కెప్టెన్ తరచు బౌండర్లను కొడుతూ ఎంత ప్రయత్నించినప్పటికీ ఆంధ్ర జట్టులో చివరి బ్యాట్స్‌మెన్ ఎదురునిలిచి గట్టిగా పోరాడారు

హైదరాబాదు బౌలర్లలో మొదటిసారిగా రంజీట్రోఫీలో ఆడుతున్న జ్యోతిప్రసాద్ రెండు వికెట్లు, ఆల్‌రౌండర్ ఎం. వి. నరసింహారావు మూడువికెట్లు, ఆబిద్ అలీ ఒకటి, ముంతాజ్ హుస్సేన్ ఒక వికెట్టు తీసుక

1974 డిసెంబర్ 2 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
కార్తీక బహుళ ఏకాదశి
తనిషు: సా॥ 4-38
అమృత: మ॥ 1-03
వర్జ్యం: రా॥ 12-23 నుంచి 1-54 వరకు

* * *

1974 డిసెంబర్ 3 మంగళవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
కార్తీక బహుళ ద్వాదశి
తనిషు: మ॥ 2-33
పూర్వాహ్ణ: మ॥ 11-44
వర్జ్యం: రా॥ 7-13 నుంచి 8-48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రంలో బలహీనవర్గాలకు నివేశన స్థలాల పంపిణీ: రెండేళ్ళలో పూర్తికాగలదని

రేపల్లె సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 30— వచ్చే రెండు మూడు సంవత్సరాలలో బలహీన వర్గాలవారికి నివేశన స్థలాలను పంచి పెట్టడం పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు రేపల్లె తాలూకాలోని ఆవరణలో జరిగిన బహిరంగ సభలో అన్నారు.

రెండవ పంటకు నాగార్జునసాగర్ నుంచి ఏటి లక్షల ఎకరాలకు నీరు అందగల దని, ఇందులో అయిదు లక్షల ఎకరాలకు గుంటూరు జిల్లా పొలాలకు సరఫరా అవుతుందని అన్నారు.

రెండవ పంటకుగాను కేంద్రం నుంచి 30 లక్షల టన్నుల ఎరువులు సప్లయి అవుతుందని అన్నారు.

జిల్లా పరిషత్తు సంస్కరణలు అమలుకాగలవని, ఎట్టి పరిస్థితులలోను ఈ కార్యక్రమం ఆగదోదని అయన సభకు చెప్పారు.

ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువులు బ్లాక్‌మార్కెట్‌కు పూనుకొనేవారు అధికారులు అనధికారులు ఎవరైనా తీవ్రంగా శిక్షింపగలమని అయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రి ఈ సభలో 280 మందికి 18 ఎకరాల నివేశన స్థలాల పట్టాలను పంచిపెట్టారు. ఈ స్థలాల ఖరీదు లక్ష 16 వేల రూపాయలు.

జిల్లాలో రైతులకు రెండవ పంటకుగాను కోటి 50 లక్షల మేరకు బుణాలు అందజేసే కార్యక్రమంలో భాగంగా 344 మంది రైతులకు సెంట్రల్ బ్యాంకు చెక్కులు రెండు లక్షల 30 వేల రూపాయలకు అందజేశారు.

మరికొందరు రైతులు, ఇతర వర్గాల వారికి నైలాన్ నూలు, మేలిరకం విత్తనాలు పంచిపెట్టారు.

రోడ్లు భవనాల మంత్రి శ్రీ తనమోలు వెంకటరావు సభకు అధ్యక్షత వహించారు.

కలెక్టర్ శ్రీ బంధియ్య స్వాగతం పలుకుతూ, కడచిన నాలు నెలలలో జిల్లాలో 36 వేల కుటుంబాలకు 61 వేల 700 ఎకరాల బంజరు పంచిపెట్టినట్టు మిగిలిన మరొక 5000 ఎకరాలవరకు డిసెంబరులో పంచిపెట్టగలమని ప్రకటించారు.

తొలుత ముఖ్యమంత్రి పట్టణంలోని అనగాని తిరగమంతరాయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఒక సభలో శ్రీ భగవంతరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

అఖిలభారత పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు వీలుగా అన్ని కళాశాలలలో ఇంగ్లీషు మీడియం తరగతులను ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ తనమోలు వెంకటరావు సభకు అధ్యక్షత వహించారు. కాలేజి కమిటీ కన్వీనర్ శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు.

ప్రిన్సిపాల్ శ్రీ డి. శేషగిరిరావు నివేదిక సమర్పించారు. డి.సి.సి అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చినయ్య, కొనసనస్థుడు శ్రీ ఎడం చెన్నయ్య విద్యార్థి ప్రతినిధి శ్రీ సి హెచ్. నాంబిశివరావు ప్రసంగించారు.

శ్రీ వై. వెంకటసుబ్బారావు వందన సమర్పణ చేశారు

అనంతరం జిల్లేపల్లిలో 15వేల రూపాయల వ్యయంతో నిర్మించిన కుటుంబనియంత్రణ ఉపకేంద్రం భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సాయంత్రం నరరంలో శ్రీ వెంగళరావు రామకృష్ణ స్మారక కళాశాల అడిటోరియం, రైతుబజార్ భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సభకు కె. సి. పి. లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. రెడ్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. వి. కృష్ణారావు (కాలేజీ కార్యదర్శి) స్వాగతోపన్యాసం చేశారు. కమిటీ ప్రెసిడెంట్ శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ స్వాగతంచెప్పారు.

భవనం నిర్మాణానికి కె. సి. పి వారు లక్ష 50 వేల విరాళం ఇచ్చారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ, స్వర్గీయ వెంగళపూడి రామకృష్ణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి పునాది వేసినవారని అన్నారు.

ఈ విద్యాసంస్థ అయిదు సంవత్సరాలు పూర్తి చేసినందున పూర్వ గ్రాంటు అందజేయగలమని హామీ ఇచ్చారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె. ఉమామహేశ్వర మూర్తి వందన సమర్పణ చేశారు.

మంత్రి శ్రీ తనమోలు కాలేజి విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జిల్లా సుబ్బారాయుడు స్వర్గీయ రామకృష్ణ నేవలను ప్రశంసించారు.

సభకు హాజరైనవారిలో శ్రీ బంధియ్య, కె. సి. పి. డైరెక్టర్ శ్రీ ఎ. విశ్వేశ్వరరావు, శ్రీపతి వి దుర్గాంబ వున్నారు.

ఐదవ ప్రణాళికలో 327 కోట్లతో 85 పరిశ్రమలు

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 1— రాష్ట్రం పారిశ్రామికంగా గొప్ప ముందడుగు వేయడానికి సిద్ధంగా వున్నదని, ఐదవ ప్రణాళికా కాలంలో 327 కోట్ల రూపాయల పెట్టుబడితో 87 భారీ, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పే పథకాలు సిద్ధంగా వున్నాయని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడిక్కడ చెప్పారు.

సంయుక్తరంగంలో పట్టణంచుట్టు పర్ధ నెలకొల్పుతున్న లామినేటెడ్ పార్టికిల్ బోర్డ్ మాన్యుఫాక్చరింగ్ విభాగానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ బసిరెడ్డి, ఈ 85 పరిశ్రమలలో 61 విభాగాలను రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పడం జరుగుతుందని చెప్పారు.

శంకుస్థాపనోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

పిల్లలమర్రిలో మహావీర్ ఆలయానికి శంకుస్థాపన

హైదరాబాద్, డిసెంబర్ 1 — మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లమర్రిలో మహావీర్ ఆలయానికి రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ కూడ హాజరయ్యారు.

శ్రీ జయప్రకాశ్ అనుచిత వైఖరి

బన్సీలాల్ విమర్శ

ఉండిపూర్, నవంబర్ 30- సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ స్వాతంత్ర్యానంతరం ఉన్మాదివలె ప్రవర్తిస్తున్నారని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ మొన్న వ్యాఖ్యానించారు.

మొన్న సాయంత్రం ఇండ్‌లో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పశువుల దాణా ఫ్యాక్టరీని ప్రజలకు అంకితంచేస్తూ శ్రీ బన్సీలాల్ పై విధంగా వ్యాఖ్యానించారు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్న ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

కాశ్మీర్ సమస్య, చైనా, పాకిస్తాన్‌లలో ఇండియా వంశాలకు తదితర అంశాలపై శ్రీ జయప్రకాశ్ దేశ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని శ్రీ బన్సీలాల్ ఆరోపించారు.

నేత్రదానానికి శ్రీ జయప్రకాశ్ నిర్ణయం

పాట్నా, నవంబర్ 30— తన మరణానంతరం తన కళ్ళను "ఐ బ్యాంకి"కి ఇవ్వడానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిశ్చయించారు.

శ్రీ నారాయణ్ ఆలిండియా ఐ బ్యాంకికి ప్రెసిడెంటు.

"నా కళ్ళు దేనికి ఉపయోగపడతాయో తెలియదు. అయితే, నా మరణానంతరం నా కళ్ళను ఐ బ్యాంకికి ఇవ్వవలసిందిగా నా అనుచరులను కోరాను" అని నేడిక్కడ విలేకరులతో అన్నారు.

తాను ఐ బ్యాంకి ప్రెసిడెంట్ పదవికి రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించినట్టు శ్రీ జయప్రకాశ్ ప్రకటించారు

కాశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారం

పాక్ ప్రధాని పొలపాట

న్యూఢిల్లీ, నవంబర్ 30— భారత దేశంతో సాధారణ సంబంధాలను ఏర్పరచుకొనాలని పాకిస్తాన్ కోరుకున్నదని, అయితే జాతీయ ప్రయోజనాలు పరిరక్షించబడవలసివున్నదని ప్రధాని భుట్టో పేర్కొన్నట్టు రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

వారం రోజుల అనంతరం తిరిగి పంజాబులో పర్యటనను ప్రారంభించిన ప్రధాని భుట్టో సాహివాల్‌పట్ట ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, జమ్ము - కాశ్మీర్ ప్రజలు స్వయం నిర్ణయాధికారం హక్కు ఏకయింలో రాజీ అనేది వుండబోదని స్పష్టం చేశారు.

మన ఎదుట రెండవ్యూహాలు అని ఈ రోజుల మూలంగా సమస్యలు పెరుగుతాయి పరిష్కారాలు వస్తాయి విద్య నేరుగా అలవరుస్తుంది.

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి అభివృద్ధి

—ఇండియా వైఖరికి సూడాన్ సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 1— శాంతియుత ప్రయోజనాలకు, అన్ని దేశాలలోను త్వరితంగా ఆర్థికాభివృద్ధి సాధించడానికి అణుశక్తిని అభివృద్ధిచేయాలన్న ఇండియా వైఖరికి సూడాన్ అంగీకరించింది

అదే సమయంలో ప్రపంచంమొత్తంమీద అణ్వాయుధాల వినియోగంపై నిషేధం విధించాలని, ప్రస్తుతంవున్న అణ్వాయుధ నిల్వలను నాశనం చెయ్యాలన్న ఇండియా వైఖరిని సమర్థించింది.

సూడాన్ ప్రెసిడెంట్ జాఫర్ మహ్మద్ నిమేరి అయిదు రోజుల ఇండియా పర్యటన పూర్తయిన సందర్భంగా నేడు విడుదలయిన సంయుక్త ప్రకటనలో పైవిషయాలు వెల్లడయ్యాయి

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్న లక్ష్యాన్ని వాస్తవం చేసేందుకు కృషిచేయవలసిందిగా ఆ ప్రాంతం దేశాలకు శ్రీ నిమేరి, శ్రీమతి ఇందిరా గాంధీలు విజ్ఞప్తిచేశారు.

పరదేశ సైనిక స్థావరాలు, అగ్రరాష్ట్రాల ఉద్రిక్తతల నుంచి హిందూ మహాసముద్రాన్ని దూరంగా వుంచవలసిన అవసరాన్ని, ప్రాముఖ్యతను ఇద్దరు నాయకులు నొక్కి చెప్పారు.

ప్రస్తుతం హిందూమహాసముద్రంలో అమెరికా నౌకాదళాలు ఉనికి దృష్ట్యా, ఈ ఇద్దరు నాయకులు చేసిన విజ్ఞప్తికి గణనీయమైన ప్రాముఖ్యత వుంది.

గినీబిసావు స్వతంత్రదేశంగా అవతరించడంపట్ల నిమేరి, శ్రీమతి గాంధీలు హర్షం ప్రకటించారు. పోర్చుగల్ కొత్త ప్రభుత్వం చేపట్టిన పలన వ్యతిరేక విధానాన్ని వారిద్దరూ హర్షించారు.

దక్షిణాఫ్రికా విషయంలో వారు ప్రస్తావిస్తూ, అక్కడ అమలుజరుగుతున్న జాతివివక్షవిధానాలను ఖండించారు

భారత ఉపఖండంలోని దేశాలమధ్య సౌహార్దత సంబంధాలు పాటించడంలో సత్ఫలితాలపట్ల నిమేరి హర్షం వ్యక్తం చేశారు.

సూడాన్‌లో జాతీయ పునర్నిర్మాణ, సంస్కరణ సాధించడంలో సంతోషం వ్యక్తం చేశారు. శ్రీమతి గాంధీ నిమేరి ఎజయలను ప్రశంసించారు. తీవ్రవాద అలీ అహ్మద్ అరాఫత్ అలీ అహ్మద్ అరాఫత్ అలీ అహ్మద్ అలను ఆహ్వానించారు. ఈ ఆహ్వానాలను ఉభయులు అంగీకరించినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షాలవల్ల రంగుమారిన ధాన్యం లెవీ కింద చెల్లింపు

ప్రధానికి శ్రీ కె. రోశయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 1— కోస్తా జిల్లాలలో ఇటీవల వారం రోజులపాటు అదుకోకుండా కురిసిన వర్షాలవల్ల కోతకు వచ్చిన వరి, ముఖ్యంగా కోసిన ధాన్యంలో కొంత దెబ్బతిని, మరికొంత రంగు మారి నందువల్ల దానిని ప్రభుత్వ లెవీ క్రింద తీసుకునే పేలు కల్పించాలని శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

తిరిగి వరుసల కాలంలో చేసిన వరి పుల్లంగాం అధిక దిగుబడి వరి వర్గాలవల్ల ఉత్పత్తిన్నది రైతులు నష్టపోతున్న సమయంలో లెవీ చేకరణకై రెవిన్యూ వారిచే నష్టపోయిన అధికారులు నోటీసులు ఇచ్చారని అయన తెలిపారు.

మూడు కోట్ల వ్యయంతో దేశంలో విత్తనాల నిల్వలు

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 30— మూడు కోట్ల రూపాయల వ్యయంతో దేశంలో విత్తనాల నిల్వలు చేయవలసిన అవసరం ఉన్నదని జాతీయ విత్తనాల సంస్థ నిశ్చయించింది.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మెయిని నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆ విషయం ప్రకటించారు.

సంస్థ 11 వ వార్షిక జనరల్‌బాడీ సమావేశం సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మేలురకం విత్తనాలు లభించేలా చర్యలతో ఈ పథకం తలపెట్టినట్టు చెప్పారు.

విత్తనాలు దేశంలో కరవు కొరతను ఎదుర్కొనడం వుండడానికి నిల్వచేసేందుకై ఈ పథకం అవకాశం కల్పిస్తుందని అయన వివరించారు.

రాష్ట్రాలు ప్రారంభించే విత్తనాల సంస్థలను సుస్థిరంచేయడానికి తమ కార్పొరేషన్ తోడ్పడగలదని, ఇందుకోసం ఆర్థికంగా, సాంకేతికంగా సహాయం చేయగలమని. ఇందుకోసం నూరు కోట్ల రూపాయలు కేటాయించినట్టు శ్రీ మెయిని అన్నారు.

కాల్పులలో ఇద్దరు ఉగ్రవాదుల మృతి

ఖమ్మం జిల్లా అడవులలో

హైదరాబాద్, నవంబర్ 30— ఖమ్మం జిల్లా గంధా అడవులలో పోలీసులకు, ఉగ్రవాదులకు మధ్య నిన్న జరిగిన కాల్పులలో ఇద్దరు ఉగ్రవాదులు మరణించినట్లు నేడిక్కడకు అధికారపూర్వకంగా లభించిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

తుపాకి, ప్రేలుడు సామగ్రి, అయుధాలు, పార్టీ కరపత్రాలను పోలీసులు స్వాధీనపర్చుకొన్నారు.

ఖమ్మం జిల్లాలో ఎక్సయిజ్ అధికారుల దాడులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబర్ 1— ఖమ్మం తాలూకా మదిరిపురం చెక్‌పోస్టు దిగ్గర జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ రవీంద్రరెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ కృష్ణారావు తమ సిబ్బందితో వెళ్ళి 3200 లీటర్ల సారాయి పట్టుకున్నారు. డిస్టిలరీలో తయారైన ఈ సారాయికి ట్రాన్స్‌పోర్టు పర్మిట్ లాంటివి ఏవి లేవని, ఇది నల్గొండ జిల్లా హుజూర్ నగర్ తాలూకా నుంచి వరంగల్ జిల్లా మానుకోటకు పోతున్నదని, దీనిని తీసుకుపోతూ దొరికిన వ్యక్తి చెప్పినట్టు తెలుస్తున్నది

ద్రవయరను, సారాయిని స్వాధీనం చేసుకొని ఖమ్మం కోర్టులో కేసు పెట్టారు. అంత పెద్ద మొత్తంలో అక్రమంగా రవాణా అవుతున్న సారాయి దొరకడం జిల్లా అధికారులను ఆశ్చర్యపరిచినట్లు చేసింది.

నర్సుపల్లి తాలూకా చెన్నూర్ గ్రామంలో ఇటీవల ఎక్సయిజ్ అధికారులు మెరుపుదాడి జరిపి ఒకేసారి 2269 లీటర్ల సారా తయారీకి ఉపకరించే బెల్లంమడ్డిని, 1లీటర్ల సారాయిని పట్టుకున్నారు. ఆ మడ్డితో నిండిన కుండలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా 23 మంది మీద కేసు పెట్టడం జరిగింది.

ఇంకొక కేసులో ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనరు శ్రీ గోపాలరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం గ్రామంలో అకస్మాత్తుగా దాడిచేసి, 2600 లీటర్ల సారా తయారీకి ఉపకరించే బెల్లంమడ్డిని, 40 లీటర్ల సారాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులపై కేసు పెట్టారని జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు.

మూడు ఎకరాల విస్తీర్ణంలో మిరపచెట్ల మధ్య 10-15రోజులలో తయారయే సుమారు నాలుగు లక్షల రూపాయల విలువజేసే 9,500 గంజాయి మొక్కలు నాటి. ఎక్సయిజ్ అధికారుల చేతిలోపడి ప్రసిద్ధికెక్కిన గుండ్లరేవు కాపురస్తుడు జి. చౌదరింగ్ పరారీలో వున్నాడని. అతని తండ్రి. ఇద్దరు కొడుకులపై కేసు పెట్టబడిందని జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ రవీంద్రరెడ్డి చెప్పారు.

ఆ మొక్కలను పూర్తిగా పెరికివేసి, కొత్తగూడెం కోర్టులో కేసుపెట్టారని తెలుస్తున్నది.

ఆంధ్ర అలౌట్

(2వ పేజీ తరువాయి)

4-60, 5-80, 6-80, 7-146, 8-148, 9-156.

హైదరాబాదు తొలి ఇన్నింగ్స్ స్కోరు: 282.

జైపూర్ క్రికెట్ మ్యాచ్ లంచ్ స్కోరు

జైపూర్, డిసెంబరు 1— ప్రెసిడెంటు X I జట్టుకు, వెస్టిండీస్ జట్టుకు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజున ప్రెసిడెంటు X1 జట్టు భోజన విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. అంతకుముందు వెస్టిండీస్ జట్టు 9 వికెట్లకు 226 పరుగులతో డిక్లేర్ చేసింది.

ప్రసిడెంట్ క్రికెట్ టెస్ట్

మద్రాసు, డిసెంబర్ 1— ఇక్కడ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో ఇండియా జట్టు 263 పరుగులకు అంతా ఔటయ్యారు. అంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు 308 పరుగులు చేసింది. ఇండియా జట్టులో టాప్‌స్కోరర్ వెంకటరి చేశారు.

హైదరాబాద్, డిసెంబరు 1— సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ కె. ఫుడుపో [illegible] నిలుచుతూ [illegible] తెలిపారు.

మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ

మద్రాసు, నవంబర్ 30— మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు పాడికగా త్రి-టయర్ స్లీపర్ కోచ్‌ను పుంచే రెండవ తరగతి బోగీని అదనంగా తగిలిస్తారు. హైదరాబాద్ నుంచి బయలు దేరే రైలును డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి, మద్రాసు నుంచి బయలు దేరే రైలును డిసెంబర్ రెండవ నుంచి ఈ ఏర్పాటు సందర్భంగా [illegible]

యువభారతి లక్ష్యాలు, ఆశయాలు

తెలుగు దాటిలో గ్రంథ పఠనా శక్తి తక్కువ. పుస్తకాలు కొని చదవడం పరి తక్కువ. పఠనాశక్తి పుస్తకాలు తెలుగు పుస్తకాలు చదవడం బాగా తక్కువే.

విద్యావంతులై సహరాందరికీ ఒకస్వంత గ్రంథాలయం వుండాలి. ఇంటికి ఇల్లాలు, పూజా గృహం ఎంత ముఖ్యమో గ్రంథాలయం అంత ముఖ్యం అందులో చరిత్ర, సాంఘిక, రాజకీయ, వైజ్ఞానిక సాహిత్యాలలో నచ్చిన అంశాలలో ఏ ఒకదానిపైనైనా గ్రంథాలు అందులో వుండాలి.

తెలుగువారిలో తెలుగుదనం చెల్లువలై పారాలి. తెలుగింటిలో తెలుగుదనం అలంకరంగా వెలగాలి. దానికి తెలుగు భాషాభిమానము కలగాలి. అందుకు మాతృభాషగా సాహిత్య పఠనమే దోహదకారి అవుతుందనే ధ్యేయంతో కృషిచేస్తున్న సంస్థ యువభారతి.

తెలుగువారిలో పఠనాభిలాష కలిగించి, పుస్తకాలు కొనడం అలవర్చాలని ఆకర్షణీయమైన గెటప్‌లో లాభనష్టాలులేని సరసమైన ధరలకు, గ్రాంథ్రప్రచురణను చేపట్టాలని యువభారతి లక్ష్యంలో ఒకటి.

సక్రమంగా అలోచించే పద్ధతి, అందంగా, శక్తివంతంగా, అర్థవంతంగా మాట్లాడకలిగే సామర్థ్యాన్ని, రచనా నైపుణ్యాన్ని, ఎదుటి వారి అభిప్రాయాలను సహనంతో వినే సహృదయాన్ని, ఆలోచనలు రేకెత్తించే వివేకాన్ని, ఉద్దీపించే చేయకలిగే అధ్యయన శీలతను, అలవరించేందుకువిదిన్న ద్యుత్కోణాలలో రూపొందించిన కార్యక్రమాలను యువభారతి నిర్వహిస్తున్నది.

ఈ సంస్థలో మహిళలతోసహా వంద మంది యువభారతీయులు సభ్యులుగా వున్నారు. వారందరు విద్యావంతులు (సాహితీప్రియులు) సహృదయులు, వారితో పాటు వాణిజ్యాన్ని మాంసంషగా అలరించు చేసుకున్న వాణిజ్యవేత్తలు ప్రముఖులు.

యువభారతికి ఈ రాజకీయ సిద్ధాంతాలతో వర్గాలతో సంబంధంలేదు. చుట్టూ అవరించుకొనివున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఒక చిన్న దీపమైనా వెలిగించాలి. అన్న సూక్తి యువభారతి పరమావధి.

యువభారతి స్థాపన జరిగి ఎదకొండు సంవత్సరాలలోను మొదటి అరు సంవత్సరాలు మౌనంగా ప్రచార కాంక్షేపం లేకుండా భవిష్యత్ సాహిత్యజగత్తులో తాము నిర్వహించవలసిన పాత్రను మనసు చేసుకొంటూ రూపు దిద్దుకుంటూ కృషిచేసింది.

సప్తమ వార్షికోత్సవాల సందర్భంగా 1970లో మారుతున్న విలువలు, రచయితల బాధ్యతలు" అన్న గోష్ఠిని నిర్వహించి, ఎటువైపు దృష్టిని ఆకర్షిస్తున్నది. ఆ సందర్భంగా ప్రముఖులచే 37 వ్యాసాలు వ్రాయించి రచన పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించింది.

అష్టమ వార్షికోత్సవాల సందర్భంగా-సాహితీ సమాలోచనం ద్వారా సమ్యక్ దృష్టిని నిర్వరచ, సమాజంలో చైతన్యపికాసానికి దోహదం చేయాలని లాహిరి ఉపన్యాస మంజరులను ప్రారంభించింది. వాటి నిర్వహణలో యువభారతి తనదైన ఒక ముద్రను ఏర్పరచుకున్నది.

సభ నిర్వహణలో ఔచిత్యాన్ని, ఒక పద్ధతిని, ఒక ఒరవడిని, సమయ నిర్వయాన్ని పాటిస్తూ ఒక ప్రత్యేకతను గడించుకున్నది.

సభా ప్రారంభాన్ని మాచి గడియారాలు పనిచేయకుండా సభికులు లేక పోలేదు.

సభా నిర్వహణ తీరు ముగ్ధుడ కలిగించింది. ఆకర్షించింది. అందుకే వేల సంఖ్యలో సాహితీ ప్రియులు సభికుడు హాజరయ్యారు.

ఇంతవరకు నిర్వహించిన లాహిరి ఉపన్యాస మంజరిలో నిన్నయ్య మొదలు కొన్నిగాచిన సాహితీమూర్తులు, శ్రీశ్రీవంటి ఆధునిక భాషా మూర్తులు పాలుపంచుకున్నారు.

గతంలోని మంచిని స్రవచిస్తూ వర్తమానంలోని కర్తవ్యాన్ని ప్రబోధించేలా అన్నిదేశాల సాహిత్య సాంస్కృతిక, వైజ్ఞానిక అంశాలపై గ్రంథ రచన చేయించి ప్రచురించడం "శతక సీమలు" అనే పేరుతో ప్రచురించి వాహిని రూపొందించింది.

ఇంతవరకు 12 పుస్తకాలు ప్రచురించారు. వీటిలో ఐరిష్ జీవనానికి సంబంధించిన అంశాలు ఒకటి.

యువభారతి ప్రచురించిన గ్రంథాలలో శతకత్రయి వివరణ-సమాలోచనం 700 పుటల గ్రంథం.

భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు జరుగుతున్న సందర్భంగా 25 సంవత్సరాలలో నాటిందిన తెలుగుదేశ ఆర్థిక, సమాజిక రాజకీయ సాంస్కృతిక రంగాల ప్రగతిని వివరించే పంచ వ్యాసాల సంకలనమే "పంచ తి"

రాజధాని లేఖ

ఈ భాషా రాష్ట్రాలలో ఇలాంటి పుస్తకం ప్రచురింపబడలేదు.

మహిళని మూడు విశ్వవిద్యాలయాలలో ఎం. ఏ. తెలుగు విద్యార్థులకు రివిజన్సు గ్రంథంగా నిర్ణయించారు.

1968 లో 'సరస్వతీ సాహిత్యకారం' కావ్యంలో గ్రంథ ప్రచురణ ప్రారంభించి ఇంతవరకు 32 గ్రంథాలను ప్రచురించారు. దాదాపు రెండు లక్షల ప్రతులను ముద్రించారు. వీటిలో 75 శాతం ప్రతులు ఇంత వరకు చెల్లుబడి అయ్యాయి

లాహిరి గ్రంథాలను ఒక్కొక్కటి 11 వేలమంది 15 వేలు, మందార మకరందాలు 40 వేలు, బలేర్ జీవ్రాల్ వ్రాసిన "ప్రోఫెట్"కు శ్రీ కాళోజి తెలుగు సేత, తెలుగు సేవలో ఇలాంటి "శతక సీమలు" అనేవి ప్రప్రథమం. యువభారతి రెండవ ప్రచురణ రంగంలో సంతకాన్ని స్థాపించిందని చెప్పవచ్చు.

మరిన పుస్తకాలలో కొన్నిటిని పెద్దుకిచ్చింది. దేశ వాదిని అందుపచేసుకుంటుంది ప్రచురణ ప్రచురించింది.

1980 తదుపరాంతంలో ఇంటర్నేషనల్ తెలుగులో ఒక్కొక్క సమస్యలు సమీక్షలనుపరిగిన 25 సమస్యలను ఎన్నుకొని, వాటిని సమీక్షించి ఇంగ్లీషులో వ్రాసిన వ్యాసాలను సంగ్రహీకరించాలని యువభారతి కృషి చేస్తున్నది. తెలుగు సమస్యలలోని సారాంశాన్ని ఇతర భాషలవారికి తెలియచేయాలన్న ధ్యేయంతో చేస్తున్న ఈ కృషి సచే సంక్రాంతినాటికి పరిపూర్ణంకాగలదు.

1975 సంవత్సరానికి మొత్తం 100పుస్తకాలను ప్రచురించాలన్న ధ్యేయంతో యువభారతి పున్నది.

ఇంత కృషిచేస్తున్న ఈసంస్థకు స్వంత భవనాలు ఏర్పరచుకోవాలన్న కోర్కె కలగడం సహజమే. అది రూపాయల నిధి పేరణకు భారతీ భూషణ పత కాలను గత సంవత్సరం ప్రారంభించింది.

సమాజంలో సామరస్యాన్ని పెంపొందించుటకు, సాహిత్యంకన్నా ఇతరమైన సాన్నిహిత్య సాధనం లేదనే విశ్వాసంతో ఇతోధికకార్యక్రమాలను రూపొందించి, యువభారతి కృషిచేస్తున్నది. చేస్తుంది.

— పి. దామోదరస్వామి

ప్రత్యేక పథకం కింద పనిచేస్తున్న టీచర్ల సర్వీసు

1974-75 లో కూడా కొనసాగింపు: 61 లక్షల 31 వేల మేరకు నిధుల మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 30—రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పథకం కింద ఎ పి చేస్తున్న ఉపాధ్యాయులకు 1974-75 సంవత్సరంలో కూడా కొనసాగిస్తూ 61 లక్షల 31 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది.

కొనసమండలి సభ్యులు శ్రీ మాదు దాలకృష్ణమ్మ, శ్రీ సింగిరాజు రామకృష్ణయ్య ఈ విషయం నేడొక ప్రకటనలో వెల్లడి చేస్తూ, ఉద్యోగాలు కొనసాగిస్తున్న ఉపాధ్యాయులు 1800 మంది సెకండరీ గ్రేడులు చెందినవారు. 14 మంది డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు. ఎడిమంది వ్యవసాయ విస్తరణాధికారులు. 154 మంది బి టి ఐ. వారని, వారిందరూ ప్రభుత్వం ముమినిసిపల్ పంచాయతీ, ఎయిడెడ్ పాఠశాలలలో వున్నారని తెలియజేశారు.

ప్రభుత్వం నిర్ణయంవల్ల గత తొమ్మిది, ఎదు మాసాలుగా వేతనాలు రాని ఉపాధ్యాయులకు వేతనాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.

భారత-బంగాల మధ్య అధికారుల స్థాయి చర్చలు

ఢాకా, నవంబర్ 30— తమ సమభూభాగాలలో సముద్ర తీరంలో పెట్రోలు నిల్వల అన్వేషణ కృషి జరుపుకొనడానికి వీలుగా రెండు దేశాలమధ్యగల ఉమ్మడి సముద్ర సరిహద్దులను గుర్తించే సమిష్టి భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య అధికారుల స్థాయి చర్చలు నేడిక్కడ ప్రారంభం అయ్యాయి.

హరిజనులకు నివేశన స్థలాల పంపిణీ

ముఖ్యమంత్రులకు శ్రీ బాబూజగ్జీవన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 30— హరిజనులు గృహనిర్మాణ స్థలాలు లేని విధంగా నివేశన స్థలాలను పంపిణీ చేయవలసిన నవంబరులో కాంగ్రెస

రెండున్నర కోట్ల విలువైన చేనేత వస్త్రాల నిల్వలు

—తూర్పుగోదావరిలో పరిశ్రమ దుస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 1— తూర్పుగోదావరి జిల్లాలో 60 చేనేత పరిశ్రమలు గురించేసిన సహకార సంఘాలు, ఇతర చేనేత సంస్థలు ఉత్పత్తిదారులవద్ద 2 నర కోట్ల రూపాయల విలువైన నూలు, పట్టు వస్త్రాలు నిల్వ ఉండిపోయాయని జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. వి. పి. కె. సత్యనారాయణరావు నేడిక్కడ ప్రకటనలో తెలియజేశారు.

జాతీయ పరిశ్రమలో ధరల తగ్గుదల, మాంద్యమే ఈ స్థితికి కారణమని ఆయన చెప్పారు.

దీనివల్ల వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయారని శ్రీ రావు చెప్పారు.

ప్రాథమిక చేనేత సహకార కేంద్రాల నుంచి కొంటారనుకొన్న సరకు కొనుగోలు చేసే కేంద్ర చేనేత సహకార సంఘం ప్రస్తుతం కొనుగోలుచేయడం నిలిపివేసిందని, దానివల్లకూడా 2.5 కోట్ల రూపాయల విలువైన వస్త్రాలు, నూలు నిల్వ ఉండిపోయిందని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని, నిల్వ వున్న వస్త్రాలను కొనుగోలుచేసి అమ్మడానికి ఏర్పాట్లు చెయ్యాలని శ్రీ సత్యనారాయణరావు విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం జ్యోచేస్తే చేనేత కార్మికులలో అశాంతి నెలకొనగలదని ఆయన హెచ్చరించారు.

విజయవాడలో జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొంటున్న హైదరాబాద్, ఆంధ్ర టీములు

సుచేత కృపలానికి ప్రముఖుల జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సుచేత కృపలానీ మృతిపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ సంతాపం తెలియజేశారు.

ఆమె ధైర్యసాహసాలను, దేశభక్తిని దేశం ఎల్లప్పుడు గుర్తుంచుకుంటుందని ఆయన తమసంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ కామరాజ్ దిగ్భ్రాంతి

మద్రాసు, డిసెంబర్ 1— శ్రీమతి కృపలానీ మృతిపట్ల పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ నేడు తమ దిగ్భ్రాంతిని వ్యక్తపరచారు.

ఆచార్య కృపలానీకి సంబంధించిన టెలిగ్రాములో తమ సానుభూతిని తెలియచేశారు.

శ్రీమతి కృపలానీ మృతి దేశానికి, పార్టీకి తీవ్ర నష్టమని తమిళనాడు పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబరు 1— కాంతిపథం కోసం శ్రీమతి కృపలానీ నిర్విరామంగా చేసిన సేవ భారతదేశ సాంఘిక సేవ చరిత్ర పుటలలో స్థిరంగా నిలచివుంటుందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీమతి కృపలానీ మృతిపట్ల ఆయన తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆమె మృతివల్ల దేశం ప్రముఖ దేశభక్తురాలిని కోల్పోయిందని ఆయన అన్నారు.

గుజరాత్ గవర్నర్ శ్రద్ధాంజలి

అహ్మదాబాద్, డిసెంబర్ 1— శ్రీమతి కృపలానీ మృతివల్ల దేశం ప్రముఖ సేవకురాలిని, ధీశక్తురాలిని కోల్పోయిందని గుజరాత్ గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాథన్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

గాంధేయ సిద్ధాంతాలకు అంకితమైన కొద్దిమంది నాయకులలో ఒకరిని దేశం కోల్పోయిందని మాజీ గుజరాత్ మద్య మంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ తమ శ్రద్ధాంజలి ఘటించారు.

ఉప రాష్ట్రపతి దిగ్భ్రాంతి

శ్రీమతి సుచేత కృపలానీ హఠాత్తు రణంపట్ల ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆమె మృతివల్ల దేశంగొప్ప దేశభక్తురాలిని కోల్పోయిందని ఆయన తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

జీవిత సంగ్రహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— శ్రీమతి సుచేత కృపలానీ 1908 లో జన్మించారు.

ఢిల్లీలోను, లాహోర్‌లోను విద్యాభ్యాసం చేశారు. గాంధీజీ ప్రభావంతో స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో పెక్కుసార్లు జైలు శిక్ష అనుభవించారు.

1946 లో రాజ్యాంగసభకు ఆమె ఎన్నికయ్యారు. తరువాత మొదటి లోకసభ సభ్యురాలయ్యారు.

1948 నుంచి 1951 వరకు కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గంలో సభ్యురాలుగా ఉన్నారు. 1951లో కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారు.

కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ జాతీయ కార్యవర్గంలో ఆమె సభ్యురాలు. ఆ పార్టీ ప్రజాసోషలిస్టుపార్టీలో విలీనం అయిన తరువాత ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా ఆమె ఎన్నికయ్యారు.

1952, 1957 జనరల్ ఎన్నికలలో ఆమె లోకసభకు తిరిగి ఎన్నికయ్యారు. తిరిగి కాంగ్రెసులో చేరిన తరువాత 1958—1960 సంవత్సరాల మధ్య కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1960 లో శ్రీమతి కృపలానీ రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించారు. 1960 నుంచి 1963 వరకు రాష్ట్ర కార్మిక మంత్రిగా పని చేశారు.

1963 లో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి అయ్యారు. 1969 వరకు ఆమె అధికారిలో ఉన్నారు. తరువాత ఆమె పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

1967 లో కాంగ్రెసు చీలినప్పుడు శ్రీమతి కృపలానీ పాత కాంగ్రెసులో చేరారు.

ఆమె భర్త ఆచార్య కృపలానీ కొంత కాలంగా న్యుమోనియా వ్యాధితో బాధపడుతున్నారు.

క్విట్ ఇండియా ఉద్యమసందర్భంలో నాయకులందరు అరెస్టుకాగా, ఎంతో ధైర్య సాహసాలతో ఆమె రహస్య ఎ. ఐ. సి. సి. కార్యాలయాన్ని, రేడియోను నిర్వహించారు.

చేశ విభజన సమయంలో ఆమె నౌఖాలిలో శ్రీమతి గాంధీకోసం కృషిచేశారు.

కాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 1— ఇండియాలో ఇదివరకు లేనిది. వచ్చే అయిదు సంవత్సరాలలో ఇండియా స్వయం సమృద్ధిని సాధించగలదని అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ అన్నారు.

న్యాయమైన ధరలకు ఆహార ధాన్యాలు

వ్యాపారస్తులకు కడప జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, డిసెంబరు 1— మార్కెట్లలో న్యాయమైన ధరలకు నిత్యం, ఇతర ఆహార ధాన్యాలు ప్రజలకు లభ్యమయ్యేటట్లు చూడాలని ఆహార ధాన్యాల వ్యాపారస్తులను కడప జిల్లా కలెక్టర్ నిన్న ఒక పత్రికా ప్రకటనలో కోరారు. అక్రమ పద్ధతులు అనుసరించే వారిపై కఠిన శిక్షలు తీసుకోవడంలో అధికారులు ఏమాత్రం సంకోచించరని ఆయన హెచ్చరించారు.

ప్రజల ఇబ్బందులను సాధ్యమైనంత త్వరగా తీర్చడానికి అధికారులు సిద్ధంగా వున్నారని కూడా ఆయన తెలియజేశారు.

పదివేలమందితో వలంటీర్ల దళం: సి. పి. ఐ. యోచన

విశాఖపట్నం, డిసెంబరు 1— వచ్చే జనవరిలో జరుగనున్న పార్టీ జాతీయ మహాసభల నిమిత్తం పదివేల మందితో దృఢమైన వలంటీరు దళాన్ని నిర్మించాలని, 1975 లో పార్టీ సభ్యత్వాన్ని 25 వేల పెంచాలని సి. పి. ఐ. యోచిస్తున్నది.

సి. పి. ఐ. 13 వ రాష్ట్ర మహాసభలో పార్టీ నిర్మాణ వ్యవహారాలపై రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు శ్రీ ఎస్. గిరిప్రసాద్ నివేదిక సమర్పిస్తూ, గత మూడేళ్ళుగా పార్టీ వివిధ రంగాలలో సాధించిన పురోగతివల్ల సంతృప్తిని వ్యక్తంచేశారు.

సదస్సులో నిన్న పార్టీ కేంద్ర కార్యవర్గం సభ్యుడు శ్రీ మొహిత్ సేన్ ప్రసంగించారు.

రాజకీయ, సంస్థా నిర్వహణ ముసాయిదా తీర్మానంపై సాధారణ చర్చ నిన్నటి సమావేశంలో ముగిసింది.

ఇటీవల రైల్వే సమ్మెలో పాల్గొన్నందుకు రిటైరైన అయిన రైల్వే కార్మికులందరినీ తిరిగి ఉద్యోగాలలోనికి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సదస్సు తీర్మానం ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్‌లో నెయ్యిమంది క్యాజువల్ కార్మికులు, 400 మంది శాశ్వత కార్మికులు నష్టపోయారని తీర్మానంలో ఆరోపించారు.

తిరుపతిలో యోగములు, ఆయుర్వేదం, వేదాల పరిశోధనకు సన్నాహాలు

మద్రాసు, డిసెంబరు 1— తిరుపతిలో 25 లక్షల ప్రారంభ పెట్టుబడితో యోగములు, ఆయుర్వేదము, వేదములు, సంగీతము పరిశోధనా కేంద్రమును నాలుగేళ్ళలో ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర కమిటీ అధ్యక్షుడు, తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ఇటీవల ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ కేంద్రం ఏర్పాటుచేయడానికి ఉద్దేశించబడిన 200 ఎకరాల స్థలాన్ని సుమారు 15 లక్షల రూపాయల ఖర్చులో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తిరుమలలో 3500 ఆరుగురు ఎత్తున వున్న 200 ఎకరాల స్థలాన్ని ఇవ్వడానికి తిరుమల-తిరుపతి దేవస్థానము ట్రస్టు బోర్డు అంగీకరించిందన్నారు.

ఇటీవల హైదరాబాదులో జరిగిన ఈ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ కమిటీ సమావేశానికి కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా అధ్యక్షతవహిస్తూ, ఇటీవల నిర్మించిన ఒక హాస్టల్ భవనాన్ని ఇన్‌స్టిట్యూట్‌కు వెంటనే ఇవ్వడానికి అంగీకరించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, టి. టి. డి. బ్రదు బోర్డుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ ఇన్‌స్టిట్యూట్‌కు ఉపాధ్యక్షులు.

యోగములు, ఆయుర్వేదం వేదములు, సంగీతం పరిశోధనా కేంద్రం రెండవ దశ కార్యక్రమం తయారు అవుతున్నట్టు శ్రీ కె. కె. షా తెలియచేశారు.

ఈ రెండవ దశ కార్యక్రమం అమలుకు ప్రారంభ పెట్టుబడి ఖర్చు క్రింద 80 లక్షల రూపాయల మొత్తం కావలసి వున్నదని, కేంద్రం నిర్వహణకు ఎటా 10 లక్షల రూపాయల మొత్తం అవసరం అవుతుందని ఆయన చెప్పారు.

హైదరాబాదులోని పతంజలి యోగ పరిశోధన కేంద్రాన్ని తిరుపతిలోని ఈ కేంద్రంతో సంలీనం చేయడానికి దాని పాలకవర్గం అంగీకరించినట్టు శ్రీ కె. కె. షా తెలిపారు.

పెందుర్తి సమీపంలో 5 ఎరువుల లారీలు పట్టివేత

నిఘా శాఖ అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, డిసెంబరు 1— విజిలెన్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. రామారావు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి గత రాత్రి ఇక్కడికి సమీపంలోని పెందుర్తి వద్ద పర్మిట్లులేకుండా ఎరువులు రవాణా చేస్తున్న అయిదు లారీలను అటకాయించారు. మొత్తం 511 ఎరువుల బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఎరువులు ఒరిస్సావంచి. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంకు అక్రమంగా రవాణా అవుతున్నాయి. అయిదుగురు లారీ డ్రైవర్లు, క్లీనర్లను అరెస్టుచేసి, జుడిషియల్ కస్టడీలో వుంచారు.

పట్టుకున్న ఎరువుల విలువ లక్ష, 15 వేల రూపాయలు.

"గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను పలాసావరకు పొడిగించాలి"

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 1— గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలును పలాసావరకు పొడిగించాలి. విజయనగరం, శ్రీకాకుళం రోడ్డులవద్ద మరి రెండు హాల్టులను ఏర్పాటు చేయాలని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు సభ్యుడు శ్రీ త్రిపురాన రాఘవధాసు గత మంగళవారంనాడు దక్షిణ మధ్య రైల్వే అధికారులను కలుసుకుని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌నుంచి శ్రీకాకుళంజిల్లాకు సరాసరి రైళ్ళు లేవని ఆయన తెలియచేశారు.

వాల్తేరు నుంచి అపైన రైలు మార్గం అగ్నేయరైల్వే ఆజమాయిషీలో వుంటుందని. అందువల్ల గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను పలాసావరకు పొడిగించటంలో ఎదురయ్యే ఇబ్బందులను దక్షిణ మధ్య రైల్వే అధికారులు వివరించారు. అయితే, వాల్తేరు నుంచి వేగంగా పోయే రైలు ఏర్పాటు విషయం కలకత్తాలోని ఆగ్నేయ రైల్వే అధికారులతో సంప్రతింపులు జరపటానికి దక్షిణ మధ్యరైల్వే అధికారులు అంగీకరించారు.

కాకినాడలో గ్రామీణ క్రీడోత్సవాలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 1— స్థానిక రంగారాయ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సుందరశివరావు మొన్న ఇక్కడ పోలీసు పెరేడ్ మైదానంలో రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను ప్రారంభిస్తూ మంచి అలవాట్లను, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని జాతీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని యువకులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయిలో గ్రామీణ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నందుకు ఆయనహర్షం ప్రకటిస్తూ, వాటినిర్వాహకులను అభినందించారు. తొలుత స్పోర్ట్స్ కమిటీ కార్యదర్శి, తూర్పుగోదావరి ఎస్. వి. శ్రీ ఎస్. రాజన్ అతిథులను సభికులకు స్వాగతం చెప్పారు.

కర్ణాటక మంత్రివర్గంలో మరిఇద్దరి చేరిక

బెంగుళూరు, డిసెంబర్ 1— కర్ణాటక మంత్రివర్గంలో మరి ఇద్దరిని తీసుకున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడు ప్రకటించారు.

వారు శ్రీ బసవయ్యశెట్టి, శ్రీ హెచ్. సి. శ్రీకాంతయ్య. ఇద్దరు స్టేట్ మంత్రులు. వీరితో శ్రీ అర్స్ మంత్రివర్గం సంఖ్య 27 కు పెరిగింది. వారితో 19 మంది క్యాబినెట్‌మంత్రులు. 12 మంది స్టేట్‌మంత్రులు.

కొత్త మంత్రుల పోర్టుఫోలియోలు తరువాత ప్రకటించగలనని శ్రీ అర్స్ చెప్పారు.

గత రెండు నెలలలో మంత్రివర్గ విస్తరణ జరగడం ఇది రెండవసారి.

విజయనగరం కౌన్సిల్‌చే మార్కెట్ నిర్మాణం

స్పెషల్ ఆఫీసర్‌చే లక్షరూపాయల మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, డిసెంబరు 1— నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన విజయనగరం కౌన్సిల్ సమావేశానికి మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ వి. వెంకటరావు అధ్యక్షత వహించి, హరిజనులకు ఇళ్ళు మంజూరు నేశారు. (మునిసిపల్ ఆఫీసరే ఒక కౌన్సిల్‌గా వ్యవహరిస్తున్నారు.)

ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు ఆదేశాలమేరకు శ్రీ టి. ధర్మారావును డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి మూడు నెలల పాటు పీటి పంపిణీ ఏర్పాట్ల విషయంలో శిక్షణపొందడానికై డిప్యూటేషన్ హైదరాబాద్ పంపడానికి కౌన్సిల్ సమావేశంలో నిశ్చయించారు.

మునిసిపల్ ఆఫీసు ఆవరణలో పడమర భాగాన ఏడు దుకాణాల గదులను ఆమోదించిన ప్లాన్‌ల ప్రకారం నిర్మించడానికి రు. 10 4000 మంజూరుచేశారు. పెద్ద చెరువుకట్టపైన వున్న ఆదంట గార్డెన్స్ నిర్వహణకై రు. 3181-50లు మంజూరు చేశారు.

నెల్లిమర్లలోని హెడ్ వాటర్ వర్క్సువద్ద వున్న క్లోరిన్ ప్లాంట్‌ను బాగుచేయించడానికి రు. 2212 ల మొత్తాన్ని కేటాయించారు.

శ్రీ కృష్ణా నివిమాహాలుకు ఎదురుగా వున్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని నివసిస్తున్న పాకీ పనివారికి పునరావాస సౌకర్యం కల్పించడానికి 1974-75 లో మురికివాడల నిర్మూలన పథకంకింద 30 ఇళ్ళు నిర్మించడానికి రూ 50 వేలు మంజూరు చేయాలని విజయనగరం కౌన్సిల్ మున్సిపల్ వ్యవహారాలశాఖ డైరెక్టర్‌ను కోరుతూ గత మార్చి 26 న ఆమోదించిన పాంతీర్మానాలు అన్నిటిని రద్దుచేసింది.

ప్రస్తుత మునిసిపల్ ఆఫీసు భవనం ఆవరణను ఒక షాపింగ్ కేంద్రంగా అభివృద్ధిచేయడానికి కౌన్సిల్ సమావేశం తీర్మానించింది.

వరంగల్లు పి. జి. సెంటర్ భవనానికి శంకుస్థాపన

వరంగల్లు, డిసెంబరు 1— వరంగల్లు పి. జి. సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి క్రిందటి నెల 27 న శంకుస్థాపన చేస్తూ ఈ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ త్వరలో కాకతీయ విశ్వవిద్యాలయంగా అవతరిస్తుందనడానికి ఈ భవనం ప్రధాన కార్యస్థానంగా రూపొందుతుందని అన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయం అవతరణను జరగవలసిన ఏర్పాట్లగురించి ఆయన ప్రసావించారు. తొలుత సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణ్‌సింగ్ ముఖ్య అతిథికి స్వాగతంపలికి మూడేళ్ళక్రితం నిలివేసిన భవనకార్యక్రమాన్ని ఇప్పుడు తిరిగి చేపట్టడం జరుగుతున్నదని, అందువల్ల ఈ సంవత్సరం చాలా మంచి సంవత్సరం అని అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 1— చెరకు ధరను టన్నుకు 85 రూపాయల నుంచి 150 రూపాయలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

బీహార్, ఆంధ్ర వేర్పాటు ఉద్యమాలు

శ్రీ ఇంద్రజిత్‌గుప్త విమర్శ

విశాఖపట్నం, డిసెంబరు 1— అధికారాన్ని చేజిక్కించుకునేందుకు గుప్త పెట్టబడిదారులు, భూస్వాములు వ్యూహంలో ఆంధ్ర వేర్పాటు ఉద్యమం, బీహార్‌లో ప్రస్తుత ఉద్యమం లాగానే సి. పి. ఐ. సెంట్రల్ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ఉద్ఘాటించారు.

సి. పి. ఐ. రాష్ట్ర శాఖ 13 వ మహాసభకు ఆయన నిన్న సందేశం పంపుతూ, ఈ ప్రమాదాలను తొలగించడంలో ఆంధ్ర, బీహార్‌లలో కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ పాత్ర వహించిందన్నారు.

మితవాద అభివృద్ధి నిరోధకులు ఎప్పటి కన్నుకు కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారని కనుక ప్రజాస్వామ్య ఉద్యమం వాటిని నిర్మూలించేవరకు విశ్రాంతి తీసుకోరాదని ఆయన ప్రతినిధులను హెచ్చరించారు.

రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటు

తిరుపతి సభలో కేంద్ర మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబరు 1— కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లైస్ శాఖల సహాయ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ ఇక్కడ బాలాజీ విద్యుత్ పరికరాల పరిశ్రమకు శంకుస్థాపన చేస్తూ కేంద్ర ప్రభుత్వం చారి పరిశ్రమలను ప్రోత్సహించినట్లు చిన్న పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడడానికి విశ్వసించినట్లు తెలియచేశారు.

రాయలసీమ ప్రాంతం పారిశ్రామికరంగం శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న కారణాన రెండు మూడేళ్ళలో ఈ ప్రాంతం స్వరూపమే మారిపోగలదని ఆయన అన్నారు. పరిశ్రమల దాన్లను ముడిపదార్థాల కొరత లేకుండా చేయడానికి, వారి పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెట్లు సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తోడ్పడుతాయని కేంద్ర మంత్రి శ్రీ శర్మ చెప్పారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డు చైర్మన్ శ్రీ నరసప్ప మాట్లాడుతూ రాయలసీమలోని పెక్కు మంది ప్రజలు పరిశ్రమలు ప్రారంభించడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.

బాలాజీ విద్యుత్ పరికరాల పరిశ్రమల గురించి ఆయన ప్రస్తావించి ఈ ప్రాంతం ప్రజలు ప్రారంభించదలచిన పరిశ్రమలలో ఇదొకటి అని. దీనిలో వివిధరకాల ఎలక్ట్రికల్ బల్బులు తయారు అవుతాయనిఅన్నారు.

కొన్ని పరిశ్రమల అభివృద్ధికి దేవస్థానం నిధులనుంచి కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి టి. టి. డి. సిద్ధంగా వున్నదని తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ శ్రీ అన్నారావు తెలియచేశారు. (శ్రీ డి. ఎస్. రాజు వందన సమర్పణ చేశారు.

పలాసాలో నేత్ర వైద్య చికిత్సా శిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పలాసా, డిసెంబరు 1— స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో ఏర్పాటైన నేత్ర వైద్య చికిత్సా శిబిరాన్ని మహాపట్నంలోని ఆంధ్రమెడికల్ కాలేజి అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ జి. రామయ్య నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. నేత్ర శస్త్ర చికిత్సా నిపుణులైన ప్రొఫెసర్ డాక్టర్ రామయ్యశెట్టి శిబిరంలో 105 కాటరాక్టు ఆపరేషన్లు, 10 వేర్ ఆపరేషన్లు చేశారు. అయిన 500 మందికిపైగా బోడ పేషెంట్లను పరీక్షించి వారికి చికిత్స చేశారు.

డాక్టర్ రామయ్యశెట్టికి ఈ కృషిలో విశాఖపట్నం కె. జి. అనుపమ్ మెడికల్ నేత్ర చికిత్సా విభాగం డాక్టర్లు ఎం. ఎస్. రామకృష్ణారావు, డాక్టర్ జి. రాధాకృష్ణ, డాక్టర్ మురళి, డాక్టర్ రంగనాయకులు, డాక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ, డాక్టర్ మురళీకృష్ణ తోడ్పడ్డారు.

ఎన్నికల పాత్తుకోసం జనసంఘం విజ్ఞప్తి

జమ్మూ, డిసెంబరు 1— దేశ నాయకత్వం నియంతృత్వంవైపు మొగ్గుచూపుతున్నదని అభిప్రాయాన్ని అఖిలభారత జనసంఘం నేడు వ్యక్తంచేస్తూ ఇకముందు ఎలాంటి ఎన్నికలు జరిగినా వాటిలో అధికార అభ్యర్థులు ప్రజల అభ్యర్థుల మధ్య ముఖాముఖిపోటీ జరిగేలాగు వీలుగా ఒక ఎన్నికల ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది.

జనసంఘ్ కార్యవర్గం నేడు ఇక్కడ జరిగిన మూడవరోజు సమావేశంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి తన మద్దతు ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

బీహార్ ఉద్యమం దృష్ట్యా వచ్చే మార్చి-ఏప్రిల్ మాసాలలో కొత్త ఎన్నికలు జరుగగలవన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తంచేసింది.

జనసంఘ్ కార్యదర్శి శ్రీ నానాజీదేశ్‌ముఖ్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సంఘ్ కార్యవర్గం ఆమోదించిన తీర్మానాల వివరాలను తెలియచేశారు. బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన కొనసాగుతున్న ఉద్యమాన్ని ప్రజలే ప్రారంభించాలని ఆయన అన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లోని జనసంఘ్ శాఖ మాజీ అధ్యక్షుడు శ్రీ షేక్ అబ్దుల్ రహమాన్‌ను పార్టికి వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణపై జనసంఘ కార్యవర్గం అయనను ఆరేళ్ళపాటు సంస్థనుంచి బహిష్కరించింది.

రైల్వే ప్రెస్ భవనాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 1— సికింద్రాబాద్‌లో రైల్వే ప్రింటింగ్ ప్రెస్ నూతన భవనాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాజన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

పేపరు మిల్లులనుంచి పేపరు తెప్పించడానికి, పుస్తకాలు, ఫారాలు ఇతర బోర్డులు పంపే నిమిత్తం ప్రెస్ వద్దనే రైల్వే లైన్ కూడా వేశారు.

ప్రతి తాలూకాలో హరిజన కళాశాల విద్యార్థుల హాస్టల్

సత్తుపల్లి సభలో మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబరు 1— ఎదిహేను లక్ష రూపాయల వ్యయంతో ఖమ్మం జిల్లా తిరగతుం బాలుర హాస్టల్‌కు సత్తుపల్లిపద్ద నిన్న సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. కొత్త ఏళ్ళువుల అన్నదానికూడా ఆయన ప్రారంభోత్సవంచేశారు.

ఆర్థిక సహాయ పథకాల కింద 11200 రూపాయల విలువచేసే 28 పాడి పశువులను, 220 ఎకరాల వైశాల్యంగల 103 పట్టాలను బలహీనవర్గాలకు మంత్రి ఇక్కడ పంచిపెట్టారు.

బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీభాట్టం, ప్రతి తాలూకా కేంద్రంలోను జూనియర్ కళాశాలవుంటే హరిజన కళాశాల విద్యార్థుల హాస్టల్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

తమకు ఇచ్చిన భూములను అమ్మివేయకుండా సాగుచేసుకోవాలని పట్టాలుపొందిన వారిని మంత్రి కోరారు. తమ భూములు అమ్మినవారిపై ప్రభుత్వం కఠినచర్య తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

షెడ్యూల్డు జాతుల ఆర్థిక సహాయక సంస్థవల్ల ప్రమోజనాలను వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయం దృష్ట్యా ఇతర రాష్ట్రాలలో కూడా అటువంటి కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలియజేశారు.

కలెక్టర్ శ్రీ వి. వి. ఆర్. కె. ప్రసాద్ ప్రసంగిస్తూ, షెడ్యూల్డు జాతుల ఆర్థిక సహాయక సంస్థ ఖమ్మంలో ప్రారంభించడం జరిగిందని, 25 లక్షల రూపాయలు వ్యయం కాగల పథకాలను కార్పొరేషన్‌కు సమర్పించడం జరిగిందని తెలియజేశారు. కార్పొరేషన్ మంజూరు కోసం 50 లక్షల రూపాయలు వ్యయం అయ్యే మైనర్ ఇరిగేషన్ పథకాలను సమర్పించినట్టు కూడా ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన కల్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ వై. రంగారెడ్డి ప్రసంగిస్తూ, జీవితబీమావల్ల ఋణంతో బలహీనవర్గాలకు కాలనీల నిర్మాణ పథకాన్ని పునరుద్ధరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

మాజీ అధ్యక్షుడు శ్రీ జె. కొండలరావు, శ్రీ జె. ప్రసాద్ కూడా సభలో ప్రసంగించారు.

సర్పంచ్ శ్రీ నరసింహారావు వందన సమర్పణ చేశారు.

సమగ్ర గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు

సమగ్ర గిరిజన అభివృద్ధి ప్రాజెక్టుకు నిన్న ఇక్కడ పరిషత్ హాలులో మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

మొదటి దశ కింద ఈ ప్రాజెక్టుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు, త్వరలో ప్రాజెక్టు ఆఫీసరును నియమిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు ఇంకా ఏడుగురు కేటాయింపు ఆ ప్రాజెక్టు పనిపై ఆధారపడి వుంటుందని. అందువల్ల అధికారులు, అనధికారులు శక్తివడి పనిచేయాలనిమంత్రి కోరారు.

జిల్లాలో చెప్పుకోదగిన

బుచ్చి సమితిలో ప్రాథమిక విద్యకోసం 11 లక్షలు

బుచ్చిరెడ్డిపాలెం, డిసెంబరు 1— మొన్న నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితి బడ్జెట్ సమావేశం సమితి ప్రెసిడెంట్ శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. బి.డి.ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు వివరాలను తెలియచేశారు.

1974—75 సవరణ బడ్జెట్టు, 1975—76 అంచనాల బడ్జెట్టు సభ్యులు చర్చించి ఆమోదించారు. సవరణ బడ్జెట్టులో రు. 21,30,707 లు ఖర్చుపుతుంది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు క్రింది విధంగా కేటాయింపులు జరిగాయి.

ప్రాథమిక విద్య రు. 11,04,310 లు సామాజికాభివృద్ధికి రు. 2,15,311 లు, వైద్యం, ప్రజారోగ్యం, రు. 1,16,160లు సాంఘిక సంక్షేమం రు. 33,675 లు, వ్యవసాయం రు. 63,200 లు, విస్తృత ఎడువుల పథకం లక్ష. నిర్వహణ రు. 96,450 లు, పశుపోషణ రు. 23 వేలు, రహదార్లు రు. 20,074 లు, పోషకాహారం రు. 22 వేలు, మహిళా సంక్షేమం రు. 9,250లు.

బలహీనవర్గాల సొసైటీలకు 4.66 లక్షలు

కోట్నూలు జిల్లాకు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 1— కర్నూలు జిల్లాలో సన్నకారు రైతులకు, బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం కల్పించడంలో సహకార సంస్థలు ఎంతో కృషి చేశాయని కర్నూలుజిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ కె. రామకృష్ణారావు ఇటీవల ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

కన్నబారు రైతులకు 73.60 లక్షల రూపాయలు ఋణంగా పంపిణీ చేసినట్టు, వంసిపెట్టిన మొత్తం ఋణాలలో ఇది 65 శాతం ఉందని ఆయన చెప్పారు.

జిల్లాలో బలహీనవర్గాల కోసం ఏర్పాటు చేసిన 43 సొసైటీలకు సహాయం చేయడానికి ప్రభుత్వం 4.66 లక్షల రూపాయలు, వాణిజ్యం బ్యాంకులు 3,40,450 రూపాయలు మంజూరుచేసినట్టు ఆయన తెలియజేశారు.

చేనేత సహకారసంస్థ

కర్నూలు, డిసెంబరు 1— రాయలసీమకు ప్రత్యేక ప్రాంతీయ చేనేత కార్మికుల సహకార సంస్థ ఏర్పాటు విషయం పరిశీలించడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన చేనేత సంఘం ఇటీవల ఎమ్మిగనూరులో సమావేశమైంది. ఈ కమిటికి శ్రీ ఏ. ఎల్. శివరామన్ నాయకత్వం వహిస్తున్నారు. ఆ సంఘంలో శ్రీయుతులు మూలవ సోమప్ప, కుందా రామప్ప, పి. డి. లక్ష్మీనారాయణ, ప్రగడ కోటయ్య, రామచంద్రరావు కళ్యాణి (మాజీ రాష్ట్ర మంత్రి), నందా నారాయణప్ప ఉన్నారు.

మాజీపార్లమెంటు సభ్యుడు శ్రీ నారాయణప్ప మాట్లాడుతూ, చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయం చేయడానికి సహకార రంగంలో ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు. చేనేత పరిశ్రమకు రిజర్వేషన్ కొనసాగించాలని, గట్టిగా అమలుజరపాలని, పద్మిడి రెడ్డికు రింగులు, రసాయనాలు చేనేత పరిశ్రమకు సప్లయి చేయాలని ఆయనకోరారు. మరమగ్గాలను ప్రత్యేకంగా చూడాలని శ్రీ నారాయణప్ప కోరారు.

శ్రీ తంగ్రద వెంకటస్వామి మాట్లాడుతూ చేనేత సొసైటీలకు నిర్వహణ పెట్టుబడి మంజూరుచేయడంలో రిజర్వ్ బ్యాంకు విధించిన షరతులను సడలించాలని కోరారు. కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలన్నారు.

రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్రాంతీయ చేనేత సహకార సంస్థను ఏర్పాటుచేయవలసిన అవసరం గురించి శ్రీ మాదాసి సోమప్ప, శ్రీకుందా రామయ్య నొక్కిచెప్పారు.

మాదాసి శివన్న వందన సమర్పణ చేశారు.

గంజాయి పట్టివేత

కర్నూలు, డిసెంబరు 1— ఎక్సైజ్ శాఖ డివ్యూటీ కమిషనర్ శ్రీ అర్జానంద్, సిబ్బంది ఇటీవల నంది కొట్కూరు తాలూకా శివపురం గ్రామంపై దాడిచేసి 151 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా అడవులలో ఈ గంజాయి పండించినట్టు విచారణలో వెల్లడైందని ఎక్సైజ్ శాఖ వర్గాలద్వారా తెలిసింది.

ముద్దాయిలకు శిక్షలు

కర్నూలు, డిసెంబరు 1— తన విడుదల నిర్వహిస్తుండగా ప్రభుత్వోద్యోగిపై దాడిచేసి గాయపరచారన్న ఆరోపణపై అత్మకూరు సర్పంచ్ శ్రీ ఎం. హుస్సేన్‌సాహెబ్, కొమ్మిదిమంది కర్నూలు ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ ఎం. రంగారెడ్డి మొన్న జైలుశిక్ష విధించారు. అక్రమ సమావేశం జరిపినందులకు 147 సెక్షన్ కింద ఆరునెలలు, గాయపరచినందుకు 332 సెక్షన్ కింద ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు. రెండుశిక్షలూ ఒకే పర్యాయం అనుభవించాలి.

1973 మే నెల 15వ తేదీన పైలాట్ముదిమంచి స్థానిక డాక్టరు ఇంటిముందు అక్రమంగా సమావేశమై జిల్లా ఫారెస్టు ఆఫీసర్ (అత్మకూరు) శ్రీ వెంకట రామారావును, రేంజి ఆఫీసర్లు శ్రీ ఎస్. బి. కామేశ్వరరావు, శ్రీ పి. నారాయణపై దౌర్జన్యం చేశారని ప్రాసిక్యూషన్ కథనం. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలను విడిచిపెట్టారు.

శ్రీ జూపూడి ప్రకటన

కర్నూలు, డిసెంబరు 1— జనసంఘ నాయకుడు, కాసనమంత్రి సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఒక పత్రికా ప్రకటనలో, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును రాయలసీమ అవసరాలకు ఉపయోగకరంగా ఉండేట్టు చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ పథకాలను విస్తృత పరిచే అవసరమున్నదని, అందువల్ల బడువత్ కమిటీ త్వరితగతి నిర్ణయంగా పనిచేయవలసిన అవసరమున్నదని అయన అన్నారు.

ఆంధ్ర బ్యాంకి ఋణ సహాయం పథకాలు: చైర్మన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబర్ 1— ఆంధ్రా బ్యాంకి గుంటూరులోని పోటీకాంపిటేటర్స్ కార్యాలయ గేటెదుట, కుటుంబ సభ్యులకోసం దానికై మూడులక్షల రూపాయల పేరుకు ఋణాలు ఇచ్చినట్టు బ్యాంకి చైర్మన్ శ్రీ కె. కె. నారాయణ్ ఇటీవల ఇక్కడ చెప్పారు.

శ్రీ నారాయణ్ ఆంధ్రా బ్యాంకి చైర్మన్ పదవిని స్వీకరించిన తరువాత బ్యాంకి శాఖలను తనిఖీచేయడానికి మొదటి సారిగా విస్సన్నపేట ఇక్కడికి వచ్చారు. ఆయన గౌరవార్థం శ్రీ ఇనుపర్తి వీరభద్రరావు నివాసంలో మధ్యాహ్నం విందుచేశారు.

ఈ సందర్భంగా శ్రీ నారాయణ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రా బ్యాంకి నిరుద్యోగులుగావున్న విద్యావంతులకు స్వయం ఉపాధికల్పన పథకం క్రింద 20 లక్షల రూపాయల మేరకు ఋణాలను మంజూరు చేసినట్లన్నారు. ఈ ఋణాల వసూళ్ళ విషయంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి తమకు హామీ ఇచ్చారని ఈ పథకం క్రింద 25 శాతం డబ్బు మదుపు పెట్టారని ఆయన చెప్పారు. బ్యాంకి, వ్యవసాయానికి, లఘుపరిశ్రమలకు ఉద్దేశించబడిన ఋణాలలో 25 శాతం మొత్తాన్ని పెట్టుబడి పెట్టిందనీ ఆంధ్రా బ్యాంకి ఒరిస్సాలోని గంజాం జిల్లాలోను, రాష్ట్రంలోని తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలోను వీరి బ్యాంకుగా వ్యవహరిస్తున్నదనీ, రాజమండ్రిలోను ఎలూరులోను రెండు బ్యాంకి శాఖలను త్వరలో ఏర్పాటుచేయడం జరుగుతుందని శ్రీ నారాయణ్ తెలియజేశారు.

జాతీయం చేయబడిన బ్యాంకులలో ఒకటిగావున్న ఆంధ్రా బ్యాంకి దాదాపు సంతృప్తికరంగా బ్యాంకి వ్యవహారాలను నిర్వహించి ప్రజల ఆదరాభిమానములను చూరకొంటున్నదని ఆయన చెప్పారు.

ఒంగోలులో ట్రాక్టర్ ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 1— మొన్న ఇక్కడ రోడ్డుపై వెడుతున్న వనయాంలో, ట్రాక్టరుకు తగిలుంచివున్న ట్రాలరు పూడిపోవడంతో ట్రాక్టరుమీద వున్న నిహెచ్. సుబ్బారావు, కర్ణ అనేవారికి తీవ్రంగా గాయాలు తగిలాయి. అదేసమయంలో క్యాంపుమంచి తిరిగివస్తున్న జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణతో, సబ్-కలెక్టరు శ్రీ జె.ఎస్. కర్ణ తమ కారులో క్షతగాత్రులను తీసుకువెళ్ళి ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్ పి. నాగన్న వారికి వెంటనే వైద్యం ప్రారంభించారు.

కల్తీ వెన్న పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 1— మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టరు పి. సుందరరావు మొన్న కాకినాడ సత్యనారాయణ ఇంటిముందు కల్తీ చేసిన 20 వెన్న డబ్బాలను పట్టుకున్నారు. వాటి విలువ 3,500 రూపాయలు కేసు నమోదు చేశారు.

ప్రభుత్వరంగం సంస్థల లెజిస్లేటర్ల కమిటీ

ప్రభుత్వరంగం సంస్థల పరిశీలను పరిశీలించే రాష్ట్ర లెజిస్లేటర్ల కమిటీ మొన్న ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లును సందర్శించింది. కమిటీ అధ్యక్షులు శ్రీ కాజ రామనాథం పత్రికలవారితో మాట్లాడుతూ, ఆర్.టి.సి., విశాఖ పక్కెర మిల్లుల పని తీరుతెన్నులపై తమ వ్యాఖ్యలు, నివేదికను వచ్చే ఫిబ్రవరిలో లెజిస్లేటర్‌కు సమర్పించగలమన్నారు.

12 మంది అసెంబ్లీ సభ్యులు, నలుగురు కౌన్సిల్ సభ్యులుగల తమ కమిటీ పైన్నేటు పరిశ్రమలను కూడా సందర్శిస్తున్నదనీ, యజమానికి, కార్మికులకి గల సంబంధాలను తెలుసుకుంటున్నామని ఆయన చెప్పారు.

తమ కమిటీ ఇప్పటికి ఉత్తర భారతదేశంలో ఏడు రాష్ట్రాలలో పర్యటించిందనీ, త్వరలో దక్షిణాది రాష్ట్రాలలో పర్యటిస్తుందని ఆయన తెలిపారు.

దక్షిణాది రాష్ట్రాల జైలు అధికారులకు శిక్షణ

వెల్లూరులో కాలేజి స్థాపన: రాష్ట్ర జైళ్ళ ఐ.జి. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, డిసెంబర్ 1— దక్షిణాది రాష్ట్రాలలోని నేరస్తుల సంస్కరణాధికారుల కోసం కొత్తగా ట్రెయినింగ్ కాలేజిని తమిళనాడులోని వెల్లూరులో త్వరలో ప్రారంభించడం జరుగుతుందని జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. మహేంద్రరెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు. అక్రమ సమావేశం జరిపినందులకు 147 సెక్షన్ కింద అరునెలలు, గాయపరచినందుకు 332 సెక్షన్ కింద ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు. రెండుశిక్షలూ ఒకే పర్యాయం అనుభవించాలి.

1973 మే నెల 15వ తేదీన పైలాట్ముదిమంచి స్థానిక డాక్టరు ఇంటిముందు అక్రమంగా సమావేశమై జిల్లా ఫారెస్టు ఆఫీసర్ (అత్మకూరు) శ్రీ వెంకట రామారావును, రేంజి ఆఫీసర్లు శ్రీ ఎస్. బి. కామేశ్వరరావు, శ్రీ పి. నారాయణపై దౌర్జన్యం చేశారని ప్రాసిక్యూషన్ కథనం. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలను విడిచిపెట్టారు.

శ్రీ జూపూడి ప్రకటన

కర్నూలు, డిసెంబరు 1— జనసంఘ నాయకుడు, కాసనమంత్రి సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఒక పత్రికా ప్రకటనలో, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును రాయలసీమ అవసరాలకు ఉపయోగకరంగా ఉండేట్టు చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ పథకాలను విస్తృత పరిచే అవసరమున్నదని, అందువల్ల బడువత్ కమిటీ త్వరితగతి నిర్ణయంగా పనిచేయవలసిన అవసరమున్నదని అయన అన్నారు.

గారసమితి బడ్జెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 1— మొన్న జరిగిన గార పంచాయతీ సమితి బడ్జెట్ సమావేశంలో సభ్యులు సమితికి చెందిన 1975-76 వ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ఒమరవిల్లి గ్రామం సర్పంచ్ శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతవహించారు.

తొలుత సమితి వి. డి. ఒ. శ్రీ జి. వెంకటేశ్వరరావు బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశానికి సమర్పిస్తూ సమితి సాధారణ నిధుల క్రింద వచ్చే ఆదాయం బహు స్వల్పమని ఈ కారణాన పంచాయతీ సమితి నిర్వహిస్తున్న మూడు ఆస్పత్రులను సమర్థంగా నిర్వహించడం సాధ్యం కాకున్నదని కొన్ని విదుసను నిర్వహించలేకుండా వున్నదని అన్నారు.

1975—76వ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలలో కమ్యూనిటీప్రసుకు రూ.25వేలు, మెడికల్ పబ్లిక్ హెల్త్ నిమిత్తం రు 1,02,000, వ్యవసాయానికి రూ 6500, పశుసంవర్ధకశాఖకు రు 33,500, మహిళాశిశు సంక్షేమానికి 5,370 షెడ్యూల్డ్ తరగతులవారి అభివృద్ధి పథకాలకు 12,210 రూపాయలు, మైనరీ ఇరిగేషన్ కార్యక్రమాలకు రు 40 వేలు, ఎరిమెంటరీ విద్యకు రూ 13,46,800, పంచాయతీ సమితి ఉద్యోగుల జీతాలు అలవెన్సులకోసం రూ 2,26,000, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు రూ 15 వేలు కేటాయింపడం జరిగిందని వచ్చే సంవత్సరంలో పంచాయతీసమితికి రు 24,76,036ల ఆదాయం, రు. 24,03,900 ల వ్యయం చూపడం జరిగిందని ఆయన వివరించారు.

ఆసంపూర్తిగా మిలిచిపోయివున్న అన్ని పాఠశాలల భవనాల నిర్మాణం పూర్తిచేయడానికి, ముఖ్యమైన రోడ్లను చేయడానికి సమృద్ధిగా నిధులు సమకూర్చాలని సమావేశ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

సమితి సాధారణ నిధుల పరిస్థితి మెరుగుపడడానికి తీసుకోవలసిన చర్యలు గురించి సూచించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశం అనంతరం శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎడువుల ఎంపిక కార్యక్రమాన్ని వెనుకటి మాదిరిగా బ్లాక్‌వారిగా కొనసాగించడం అవసరం అని అన్నారు.

సెంట్రల్ జైలు వార్డర్లకు అవార్డులు ప్రదానం చేశారు.

జైల్ సూపరింటెండెంటు శ్రీ సి. బి. కపాడియా స్వాగతం చెప్పారు.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యూనివర్సిటీ శాఖ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్ర యూనివర్సిటీ శాఖకు శ్రీ కిషోర్ల రామమూర్తి మొన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎ. వి. ఎల్, శాస్త్రి అధ్యక్షత వహించారు.

1974—75 సంవత్సరానికి పరిషత్ అధ్యక్షుడుగా శ్రీ బి. బలరామరెడ్డి, కార్యదర్శిగా శ్రీ సి. రవీంద్రనాథ్ ఎన్నికయ్యారు.

తొలుత శ్రీ సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ అప్పలనాయుడు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి టౌన్‌హాల్ కమిటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 1— స్థానిక టౌన్‌హాల్ సమితి సర్వసాధారణ సమావేశం ఇటీవల జరిగింది. ఈ కింది తీర్మానాలు కార్యదర్శిని ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు పోతుల వీరభద్రరావు అధ్యక్షులు, గంధం రామారావు ఉపాధ్యక్షులు, గారపాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి, ప్రగళ్ళపాటి వివరిన్న సహాయ కార్యదర్శి, దండిమూడిలింగేశ్వరరావు కోశాధికారి

సమితులకు నిధులు, హెచ్చు అధికారాలు: సిరిసిల్ల సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, డిసెంబర్ 1— పంచాయతీ సమితులకు విస్తృతాధికారాలను, అధికంగా నిధులను చేకూర్చవలెనని మొన్న కరీంనగరం జిల్లా సిరిసిల్ల సమితి సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ వి. ఛెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితికి జిల్లా కేటాయింపులో 9.5 శాతం ఎడువుల కేటాయింపు జరిగినదనీ, గత కేటాయింపు కంటె ఇది హెచ్చేనని, వేసవి వంటకు మిశ్రమ ఎడువుల లోపం కలదనీ, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు దాదాపు వంద టన్నుల 15:15:15 ఎడువులను ఆదనంగా—కొన్ని సమితులు విధిమాలించుకొనలేకపోయిన ఎడువుల విల్వాలనుంచి ఇవ్వడానికి అంగీకరించారని శ్రీ వెంకటరెడ్డి తెలిపారు.

ఎడువుల కేటాయింపు సమితిలో సాగుదల విస్తీర్ణాన్ని బట్టి జరుగుచుందనీ, తహశీల్దారు కార్యాలయం వారు తక్కువ విస్తీర్ణాన్ని చూపగా గ్రామాభివృద్ధి అధికారుల నివేదికలు హెచ్చు విస్తీర్ణాన్ని చూపిస్తున్నాయనీ కూడా శ్రీ వెంకటరెడ్డి వెల్లడించారు.

1974—75 ఖరీఫ్ ఉత్పత్తి ప్రణాళికను వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ మనోహర్ రావు వివరిస్తూ, అధికోత్పత్తి నిచ్చు వరి వంగడాలు 2,400 హెక్టార్లలో సాగుదల లక్ష్యంకాగా 4,023 హెక్టార్లలో సాగుదలయనీ, 510 హెక్టార్ల హైబ్రిడ్ మక్కకు 665 హెక్టార్ల సాధన జరిగినదని విశదీకరించారు.

ప్రభుత్వ కమిటీలలో స్త్రీలకు ప్రాతినిధ్యం

రాష్ట్ర మహిళా విద్యా మండలి అధ్యక్షురాలి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 1— ప్రభుత్వ కమిటీ లన్నింటిలో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వాలని రాష్ట్ర మహిళా విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్న రాజా మొన్న కోరారు.

ఇక్కడ శ్రీకాకుళం శ్రీకళాశాలలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ అమె ఈ విషయం చెప్పారు. హైస్కూలు విద్యార్థినులకు తగినంతగా హాస్టల్ వసతి లేకపోవడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా విద్యార్థినుల కోసం మార్గాలను, పద్ధతులను పరిశీలించి, దాని పెంపుదలకు సూచనలు చేయడం మండలి లక్ష్యమని అమె చెప్పారు.

స్వాతంత్ర్యయోధుడు శ్రీ కవ్వగంటల సుబ్బారావు సభకు అధ్యక్షతవహించారు. శ్రీంధర ఉపాధికల్పన ప్రాతిపదికగా నైతిక, అధ్యాత్మిక విలువలను పెంచే విద్యా విధానం ఉండాలని అయన అన్నారు.

తొలుత శ్రీమతి అమ్మన్నరాజా శ్రీల కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. సమ్మెలు, బెదిరింపులకు దిగకుండా వినయవిధేయతలతో తమ విధ్యను కొనసాగించాలని బాలికలను అమె కోరారు.

బాలికల హైస్కూలుకు ప్రక్కన వున్న 15 ఎకరాల స్థలాన్ని హైస్కూలుకు ఇవ్వాలని కోరుతూ శ్రీల కళాశాల కమిటీ ఒక మెమొరాండం సమర్పించింది. కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణానికి 12 లక్షల రూపాయలు గ్రాంటుగా ప్రభుత్వంనుంచి యిప్పించాలని ఆ పత్రంలో కోరారు.

ఇందుకోసం ప్రజలు విరాళంగా ఇచ్చిన మూడు లక్షలకు పైగా రూపాయలను డిపాజిటు చేశారు. ప్రస్తుత కళాశాల బాలికల హైస్కూలులో పనిచేస్తున్నది.

సభికులను శ్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గెర్ట్రూడ్ స్వాగతం చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పరమహంస వందనసమర్పణ చేశారు. తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

రాజమండ్రి టౌన్‌హాల్ కమిటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 1— స్థానిక టౌన్‌హాల్ సమితి సర్వసాధారణ సమావేశం ఇటీవల జరిగింది. ఈ కింది తీర్మానాలు కార్యదర్శిని ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు పోతుల వీరభద్రరావు అధ్యక్షులు, గంధం రామారావు ఉపాధ్యక్షులు, గారపాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి, ప్రగళ్ళపాటి వివరిన్న సహాయ కార్యదర్శి, దండిమూడిలింగేశ్వరరావు కోశాధికారి

గుడివాడలో జరిగిన మహిళా సదస్సులో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

వరంగల్లు పి.జి. సెంటర్‌లో ఆర్థిక శాఖ

ప్రిన్సిపాల్ చే ప్రారంభోత్సవం

వరంగల్లు, డిసెంబరు 1— వరంగల్లు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌లో ఆర్థిక శాఖను ప్రిన్సిపాల్- ప్రొఫెసర్-సత్య నారాయణ్ సింగ్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సిలబస్ ప్రణాళికలోను, బోధనవిధానంలోను కొత్త పద్ధతులను అవలంబించాలని ఉద్బోధించారు.

ఎకనమిక్స్ శాఖ అధిపతి ప్రొఫెసర్ వెంట రామకృష్ణకృషిని ఆయన కొనియాడారు.

ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ ఇతర కాలేజీలలోను, ఇతర శాఖలలోను సన్నిహిత సహకారానికి కృషిచేయగలనని అన్నారు. అందుకు తరచు గోష్ఠులు నిర్వహించనున్నట్టు కూడా ఆయన వెల్లడించారు. ఈ శాఖకు చెందినవారి అభిప్రాయాల ప్రచురణకి ఒక పత్రిక ప్రారంభించగలమని కూడా ఆయన వెల్లడించారు.

డాక్టర్ ఎం. నాగరాజారావు వందన సమర్పణ చేశారు.

రిసెర్చి మెథడాలజీలో పది రోజుల కోర్సు

పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారు ఐ.సి.ఎస్.ఎస్.ఆర్. దక్షిణ ప్రాంతం శాఖతో కలసి రిసెర్చి మెథడాలజీలో పది రోజుల తరగతులకు 18 వ తేదీన ప్రొఫెసర్ శ్రీ జి. రామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సాంఘిక పరిశోధన ఇప్పటివరకు ప్రధాన నగరాలలో వున్న మరి కొద్ది యూనివర్సిటీలకు మాత్రమే పరిమితమై వున్నదని ప్రొఫెసర్ రామిరెడ్డి అన్నారు.

ఇప్పుడు సెమినార్స్ మెథడాలజీ కోర్సుల నిర్వహణద్వారా పరిశోధనను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన వెల్లడించారు.

ఐ.సి.ఎస్.ఎస్.ఆర్. కార్యదర్శి శ్రీ జె. సి. నాయక్ కృషిఫలితంగా దీన్ని వికేంద్రీకరణ జరిగిందని ఆయన అన్నారు. ఆయన కృషి ఫలితంగానే బొంబాయి, కలకత్తా, హైదరాబాద్‌లలో ప్రాంతీయ కేంద్రాలను నెలకొల్పినట్టు ప్రొఫెసర్ రెడ్డి చెప్పారు.

సభకు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ సత్యనారాయణ్ సింగ్ అధ్యక్షత వహించారు.

ఈ కేంద్రంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధిపతి, ఈ కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ పి. ఎ జేమ్స్ ప్రతినిధులకు స్వాగతం చెప్పి, ఆ తర్వాత వందన సమర్పణ చేశారు.

డిసెంబరు 18 న ఢిల్లీలో "బోనస్"పై సెమినార్

హైదరాబాద్, డిసెంబరు 1— అఖిల స్టేట్స్ స్టాఫ్‌కాలేజీ అధ్వర్యాన వచ్చే నెల 18 వ తేదీ నుంచి మూడు రోజులపాటు న్యూఢిల్లీలో బోనస్ పైమెంట్ పేరర్స్ అన్న అంశంపై సెమినార్ జరుగుచుందని స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. పి. సేన్ ఇటీవల ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

ఈ సెమినార్‌లో వైస్‌యూనియన్ నాయకులు శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, ఆర్జి ఫెర్నాండెజ్, టి. రామానుజం తదితరులు పాల్గొంటారని అయన పేర్కొన్నారు.

లైబ్రరీ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, డిసెంబరు 1— గత అక్టోబరు నెలలో హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు నిర్వహించిన లైబ్రరీ సైన్సు సర్టిఫికెట్ కోర్సు పరీక్షలో ఈ క్రింది సెంట్రల్ అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి ప్రకటించారు.

ప్రథమశ్రేణి: (మెరిట్) 4 శ్రీమతి ప్రేమరాదుదుత్తై. 1. 2. 3. 4.

ద్వితీయ శ్రేణి: 5. 6. 7. 8. 12.

తృతీయ శ్రేణి: 13. 17. 18. 19.

రాష్ట్రంలో చేపల రేవుల నిర్మాణం

ప్రపంచ బ్యాంకి అధ్యయన బృందం పరిశీలన

విశాఖపట్నం, డిసెంబర్ 1— దేశంలో పర్యటన సంబంధ గురించి అధ్యయనం జరుపుతున్న ప్రపంచ బ్యాంకి బృందం విస్తృతం ఇక్కడ వున్నది.

దేశంలో ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి 75 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడానికి ప్రపంచం బ్యాంకి ఆసక్తితో వున్నదని ఈ బృందంవెంట వున్న వ్యవసాయ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ డీడీకో విలేకరులతో చెప్పారు.

ఈ సంవత్సరాంతానికి ఈ సంఘం నివేదిక సిద్ధంకాగలదు.

ఫిషింగ్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయంతోపాటు భారతదేశానికి ఫిషింగ్ బోట్లు, యంత్రాల సహాయంతో నడిచే పడవలు, ట్రాలర్లు మొదలైనవి సప్లయిచేయడానికి ప్రపంచం బ్యాంకి ఉద్దేశిస్తున్నది.

విశాఖలో మూడున్నరకోట్ల వ్యయంతో ఫిషింగ్‌హార్బర్ నిర్మించాలన్న ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, ప్రపంచంబ్యాంకికి ఈ ప్రాజెక్టు విషయంలో కూడా ఆసక్తివున్నదనీ ఈ బృందంవెంట వున్న భారతీయ అధికారులు పేర్కొన్నారు.

4,12,70,000 రూపాయలతో కాకినాడలోను, 1,18,50,000 రూపాయలతో తెనాలి సమీపంలో విజాంపట్నంవద్ద రెండు ఫిషింగ్ ప్రాజెక్టులకు కూడా ప్రపంచం బ్యాంకి ఆర్థిక సహాయం అందచేసే అవకాశాలు వున్నాయి.

హత్యకు దారితీసిన అనుమానం

నిజామాబాద్‌లో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, డిసెంబరు 1— లీడీ అకుల లోడ్‌చేయడానికి ముగ్గురు కూలీలు జగిత్యాల్ వెళ్ళారు. వారిలో ఒక కూలీ మృతదేహం దాబిలో కనవచ్చింది.

మిగతా ఇద్దరు కూలీలు జస్వంత్, యశ్వంత్ నిజామాబాద్ తిరిగివచ్చారు. జగిత్యాల్‌లో చనిపోయిన కూలీ జశ్వంత్ దగ్గర బందుపు చనిపోయిన వ్యక్తిని మరొక కూలీ యశ్వంత్ హత్య చేయాలన్న ఉద్దేశంతో దాబిలో తోసివుంటాడని జశ్వంత్ అనుమానించాడు.

యశ్వంత్‌పై పగతీర్చుకొనడానికి చిరు నప్పుతో అతనిని జనవంత్ పట్టణ శివారులోని గొల్లగుట్టకు తీసుకొనివెళ్ళి, ఇద్దరు బాగా మద్యం సేవించారు. ఆ తర్వాత యశ్వంత్‌ను ఆ సమీపంలోని కొండదగ్గరకు జశ్వంత్ తీసుకొనివెళ్ళి పెద్ద రాళ్ళతో అంతమొట్టి చంపాడు.

ఈ కేసును దర్యాప్తు చేస్తున్న నిజామాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. బాలయ్య జస్వంత్‌ను అరెస్టు చేశారు. జస్వంత్ తాను హత్య చేసినట్టు అంగీకరించి, తాను హత్య చేయడానికిగల కారణాలను వివరించాడు.

భీమవరంలో భవనం నిర్మాణానికి విరాళం

భీమవరం, డిసెంబరు 1— స్థానిక బాంబరు అఫ్ కామర్సువారు తలపెట్టిన భవన నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి తమ తండ్రి స్మారకచిహ్నంగా శ్రీ

కాకినాడ చేపల రేవుకు మూడు కోట్ల సహాయం

—అంతర్జాతీయ నిపుణుల వెలడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 1— కాకినాడ చేపలరేవులో మరిన్ని చేపల పడవలు, నౌకల రాకపోకలకు అవకాశం కల్పించాలంటే రేవు విస్తరణ జరపవలసిన అవసరం ఉందంటూ ప్రపంచ బ్యాంకు నిపుణులు ఎస్. బుర్గోస్, డిప్యూటీ జె గుకియాన్ నిన్న ఇక్కడి అధికారులతో మాట్లాడుతూ తెలిపారు.

రేవు విస్తరణకు అయిదుకోట్ల రూపాయల ఖర్చుతో అందనాలు పూర్తియ్యాయని. ఈ మొత్తంలో 60 శాతం అనగా మూడుకోట్లు ప్రపంచ బ్యాంకు ఇస్తుందని వారు చెప్పారు. మిగిలిన సొమ్ము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మ్యాచింగ్ గ్రాంటు ద్వారా ఫిషరీస్ కార్పొరేషన్ సమకూర్చుతాయి.

ప్రపంచ బ్యాంకుకి చెందిన మత్స్య పరిశ్రమ నిపుణుడు ఎస్ బుర్గోస్, సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు డిప్యూటీ జె గుకియాన్, మత్స్య, వ్యవసాయ శాఖ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ జె వి. హెచ్. దీక్షితులు మత్స్యశాఖ డైరెక్టరు శ్రీ ఎస్ ఎస్ జయరావు కేంద్ర మత్స్య సహకార సంఘానికి చెందిన శ్రీ సుబ్బారెడ్డి మొన్న కాకినాడ రేవును, ఇరాని చేపల రేవులను సందర్శించారు.

ప్రపంచ బ్యాంకు బృందం, రాష్ట్ర రేవు అధికారి శ్రీ పైన్ వ్యాన్‌నందం, జిల్లా కలెక్టరు శ్రీ సి ఎస్. రంగాచారితో చర్చలు జరిపింది.

మరిన్ని చేపల రేవులు కోస్తా తీరంలో నెలకొల్పడం ద్వారా మత్స్య పరిశ్రమకు సహాయపడవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల అధ్యక్షుడు శ్రీ పల్లాడిసామి ప్రపంచ బ్యాంకు బృందానికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వరకు మత్స్యకారుల గ్రామాలను కలుపుతూ రోడ్లు వేయాలనికూడా ఆయన అభ్యర్థించారు.

అవినీతి నిర్మూలనకు శాంతియుత ఉద్యమం

రాష్ట్ర ప్రజలకు కాకినాడలో శ్రీ ఎస్. జి. గోరే పిలుపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 1— పోరుబిడ్డ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే గత రాత్రి ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ, బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని, స్వాతంత్ర్యోద్యమం నాటి మహాత్మా గాంధీ ఉద్యమంతో పోల్చారు.

బీహార్‌లో ప్రజాఉద్యమాన్ని అణచివేయడంద్వారా కాంగ్రెసుపార్టి ఫాసిస్టుపద్ధతులు అవలంబిస్తున్నదని ఆయన విమర్శించారు.

బీహార్‌లో విద్యార్థులు, యువకులు ఆందోళన ప్రారంభించి శ్రీ జయప్రకాశ్‌ను నాయకత్వం వహించవలసిందిగా కోరారని శ్రీ గోరే తెలిపారు. ప్రజల బలపరంతం మీదనే ప్రతిపక్షపార్టీలు ఆ ఉద్యమంలో చేరాయన్నారు.

అవినీతి నిర్మూలనకు శాంతియుత ఉద్యమం ప్రారంభించవలసిందిగా శ్రీ గోరే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

శ్రీ ఎస్. కొండలరావు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మల చౌదరికూడా ప్రసంగించారు.

తొలుత శ్రీ తూమాటి దాలకోటేశ్వరరావు సాగితం పలికారు.

శ్రీ కాకా జన్మధనరావు వందన సమర్పణ చేశారు.

రాయలసీమలో ఆరుకోట్లతో పశుగణాభివృద్ధి పథకం

కర్నూలు సదస్సులో అధికారుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 1— కర్నూలు కడప, అనంతపూర్, చిత్తూరు, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలకు చెందిన మూడు తాలూకాలు, నల్లగొండకు చెందిన ఒక తాలూకాకు చెందిన పశు సంవర్ధక శాఖ ప్రాంతీయసదస్సు కర్నూలులో మూడు రోజులపాటు జరిగింది. పశువులు, కోళ్ళు, గొర్రెల పెంపకం, అభివృద్ధికి సంబంధించిన అంశాలను సదస్సులో చర్చించారు.

ఈ జిల్లాలలో అయిదవ ప్రణాళికాకాలంలో ఆరుకోట్ల రూపాయల ఖర్చుతో అమలు జరపవలసిన పథకాలను సదస్సు రూపొందించింది.

సదస్సుకు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టరు ఎమ్ అహ్మద్ షఫీఉల్లా అధ్యక్షత వహించారు. దుర్భిక్ష ప్రాంతాలలోని వెనుకబడిన జిల్లాలలో వుండే వెనుకబడిన వర్గాల ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచవలసిన అవసరాన్ని డాక్టరు ఎమ్ అహ్మద్ వొక్కి చెప్పారు.

కర్నూలు, కడప జిల్లాలలో కె.సి.కెనాల్ ప్రక్కన వుండే ప్రాంతాలలో సమగ్ర పశుగణాభివృద్ధి పథకాన్ని చేపట్టనున్నట్టు ఆయన ప్రకటించారు. పశుగణం, పాడి పరిశ్రమ అభివృద్ధికి 50 లక్షలు పెట్టించవున్నామని, ఈ పథకం అమలుకు సంబంధించి డిప్యూటీ డైరెక్టరు హోదాలో అధికారిని నియమించనున్నామని ఆయన తెలిపారు.

ఇండో—డేనిష్ ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లా పనకానిలో జెర్సీ పశువుల కేంద్రాన్ని 60 లక్షల ఖర్చుతో అభివృద్ధి చేయనున్నామని, త్వరలో డెన్మార్క్‌నుంచి వంద జెర్సీ పశువులు తెప్పించనున్నట్టు ఆయన వివరించారు.

రాష్ట్రంలో పాల ఉత్పత్తి అభివృద్ధికి పనకానిలో పశువులక్షేత్రం ఎంతో సాయపడుతుంది.

అనంతపురం జిల్లాలోని దుర్భిక్షప్రాంతాలలో పశుగణాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు రెండు కోట్ల రూపాయలు ఇచ్చింది. ఇదిగాక రాష్ట్ర ప్రభుత్వం ఆరుకోట్ల వ్యయం చేసే పథకాలు చేపట్టింది.

దీనిలో కోటి 80 లక్షలు ప్రకాశం జిల్లాలోను, 60 లక్షలు నల్లగొండ జిల్లాలోను ఖర్చు చేస్తారు.

పశువులు, గొర్రెలు, కోళ్ళు అందజేయడం ద్వారా బలహీనవర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే ఈ పథకం లక్ష్యం.

చర్చలలో కడప పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ డైరెక్టరు డాక్టర్ వి అంజనేయులుతదితరు అధికారులు కూడా పాల్గొన్నారు.

భూమి తనఖా బ్యాంకి భవన ప్రారంభోత్సవం

పత్తికొండలో మంత్రి శ్రీ బత్తినచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 1— ఇక్కడికి సుమారు 53 మైళ్ళ దూరాన వున్న పత్తికొండలో 67 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పత్తికొండ భూమితనఖా బ్యాంకి భవనానికి రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న ప్రారంభోత్సవంచేస్తూ, ఈ బ్యాంకి స్వంత భవనాన్ని నిర్మించుకొని, ఇతర భూమి తనఖా బ్యాంకుల స్వంతభవనాలు నిర్మించుకొనే ఆదర్శప్రాయమైనదని అన్నారు.

కేంద్ర భూమి తనఖా బ్యాంకి రైతులు నిలదొక్కుకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి తీసుకొంటున్న చర్యల గురించి వివరించారు.

పథకు కర్నూలుజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతవహించారు.

భూమి తనఖా బ్యాంకుల అధికారుల ప్రాంతీయ సమావేశాలు

రాష్ట్ర మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోని భూమి తనఖా బ్యాంకుల అధికారుల సమావేశాలు త్వరలో ఏర్పాటుచేస్తున్నట్లు తెలియచేశారు.

రాయలసీమ ప్రాంతం భూమి తనఖా బ్యాంకుల అధికారుల సమావేశం డిసెంబరు 18 న తిరుపతిలో జరుగుతుందని, ఆంధ్రప్రాంతం సమావేశం విజయవాడలోను, తెలంగాణా ప్రాంతం సమావేశం వరంగల్లులోను జరుగుతాయని ఆయన వివరించారు.

పౌరాణిక నాటకాల ప్రదర్శనలో పోటీలు

నారాయణపురం డిసెంబరు 1—తెలుగువారి పౌరాణిక నాటక కళాప్రక స్థితి, ఔన్నత్యాన్ని పునరుజ్జీవింప చేయడానికి, కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహాన్ని, ప్రత్యేకత కలిగించడానికి నారాయణపురంలో పౌరాణిక నాటకాల ప్రదర్శన పోటీలను వచ్చే జనవరిలో జరుపనున్నారు.

ఉత్తమ ప్రదర్శనకు మొదటి బహుమతిగా రెండువేలు, ద్వితీయ బహుమతిగా వేయి రూపాయలను ఇస్తారు. నటనకు ఇతర బహుమతులు కూడా వున్నాయి.

పోటీలలో అన్నిసమాజాలవారు నటీనటులు పాల్గొన్నారు.

ఎంట్రీ ఫారాలు, విజ్ఞప్తులు మొదలయిన వివరాలకు "శ్రీ డి ఆర్. పట్నాయక్, ప్రిన్సిపాల్, శ్రీ అరవింద శత జయంతి కళాశాల, ప్రెసిడెంట్, లలిత కళా పరిషత్తు, నారాయణపురం, వత్సవగోదావరి జిల్లా" చిరునామా నుంచి పొందవచ్చు.

దరఖాస్తులు పరిషత్తుకు చేరడానికి, చివరి రోజు వచ్చేనెల 15వ తేదీ స్క్రూటినీ ముగింపు 25వ తేదీ. ఈ తేదీలను ఎట్టి పరిస్థితిలోను మార్చరు.

జనవరిలో యువజనోత్సవాలు

హైదరాబాదు, డిసెంబరు 1— వచ్చే జనవరి మూడవవారంలో వివిధ పోటీలతో యువజనోత్సవాలు జరపడానికి నిశ్చయించినట్టు ఉస్మానియా యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ కమిటి కన్వీనర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఉత్సవం జరిగే తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని, రవీంద్రభారతిలో జరిగే సభలో పోటీ విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

పాలేరు, వైరా రిజర్వాయరులలో పడవల ఏర్పాటు

విలాస యాత్రల నిమిత్తం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబర్ 1— ఖమ్మం జిల్లా పాలేరు, వైరా రిజర్వాయరులలో విలాస యాత్రల నిమిత్తం రెండు పడవలను ఏర్పాటుచేశారు. ఒక్కొక్క పడవలో పది సీట్లు వుంటాయి. తలకు 50 పైసలు వసూలు చేస్తారు.

విలాసయాత్రలకు వచ్చే బృందాలు ఈ పడవలలో సీట్లను ముందుగా రిజర్వు చేసుకొనడానికి ఖమ్మంలోని జిల్లా సమాచార శాఖ అధికారికి వ్రాయవచ్చు. ఇలాంటివారికి పాలేరు, వైరాలలో విశ్రాంతి మందిరాలు కూడా వున్నాయి.

బలహీన వర్గాలకు పొదుగుడు గుడ్డ పంపిణీ

తిరుమలాయపాలెం సమితివారు బలహీన వర్గాలకు 6వ తేదీన రెండువేల పొదుగుడు గుడ్డను పంచిపెట్టారు. గత సంవత్సరం కూడా ఎస్సీ అభివృద్ధి శాఖద్వారా మూడువేల గుడ్డను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అప్పుడు పత్రికా శాఖ నిర్వహించింది.

నిశ్శుల్కం ఆర్థిక విధానం

శ్రీ మొహిత్‌సేన్ విమర్శ

విశాఖపట్టణం, డిసెంబరు 1—కాంగ్రెసు ఎన్నుకున్న మిశ్రమ ఆర్థిక విధానంవల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని సి. పి. ఐ నాయకుడు మొహిత్‌సేన్ నిన్న ఇక్కడి చెప్పారు.

లయన్స్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ గుప్తధనం, అధికారికంగా వలసిన మణీ అవుతున్న ధనం రెండు పరస్పర సహకారంతో పనిచేస్తున్నాయని, ఈ రెండింటిని వేరుచేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

వర్గీకృత ప్రకటనలు

పోయినవి

24వ తేదీన ఆదివారం ఉ॥గం॥ 11-00 లకు గుడివాడ నుండి విజయవాడ వయా మానికొండ బస్సులో పోలోలువున్న కవరు పోయినది. దొరికినవారు దయచేసి యీ దిగువ అడ్రసుకు తెలుప గోరుచున్నాము

Manager, Apsara Theater, Vijayawada.

టెండరు నోటీసు

చేపాడు గ్రామ పంచాయతీ

ఈ క్రింది లిఖితపర్చిన పనులకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. తి. 10-12-74 వ తారీకు గంటలలో పంచాయతీ ఆఫీసునకు టెండర్లు. ఎచ్చునట్లు పంపవలెను. పైను మించిన టెండర్లను అంగీకరించబడవు. అదేరోజు 3-30 గంటలకు వచ్చిన టెండర్లను తెరువబడును. మిగిలిన వివరములను ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవలెను.

పని వివరములు:

1. కాకి సుందరరావు దొడ్డి నుండి మాలపల్లి రోడ్డు రాజు పాలెం వరకు గల రోడ్డునకు రబ్బిషు రోడ్డు వేయించుటకు.

ఎస్టిమేటు 4500-00 సెక్యూరిటీ డిపాజిట్టు 225-00

2. హరిజనవాడి రీడింగు యామునకు రిపేరింగు చేయించుట.

ఎస్టిమేటు 270-00 సెక్యూరిటీ డిపాజిట్టు 13-50

పైన తెలియపర్చిన పనులు చేయించుటకై టెండర్లు పంపించినవారు సర్పంచి గారికి ఆమోదించుటకునూ, లోనివేయుటకునూ పూర్తి అధికారము గలదు. లేక వారి అనుమతి పొందినవారికిగాని అధికారము గలదు

చేపాడు నన్నపనేని వెంకటేశ్వర్లు,
తేదీ 22-11-74 సర్పంచ్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

సామిల్లు డివిజను రాజమండ్రి

మారుజాతి కలప వేలము

స్థలము	తేదీ. కాలము	సరుకు వివరము. పరిమాణము.
గవర్నమెంటు టింబరు డిపో రాజమండ్రి	19-12-74 గం. 10-00లు	సుమారు 900 ఘ॥ మీ మారుజాతి కలప జాతివారిగా మరియు లాట్లువారిగా
గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి	2-12-4 9-12-74 16-12-74. 23-12-74 మరియు 30-12-74 గం 9.00లు	మారుజాతి కోత రద్దు
	18-12-74 గం. 11.00లు	125 ఘ॥ మీ. 1 లాటుగా
	18-12-74 గం. 11-00లు	26-12-74 నుండి 25-1-75 వరకు చిత్తి పొట్లు తీసుకొను హక్కు సుమారు రోజు 50, 60 బస్తాలు.

ఇతర వివరములు వివరములు, జిల్లా పారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను రాజమండ్రి—2 నుండి పొందవచ్చును

(సం.) సి. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
సామిల్లు డివిజను. రాజమండ్రి.

దేవగ్రామంలో గ్రంథాలయం స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, డిసెంబరు 1— పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు సమితికి చెందిన దేవగ్రామంలో యువజన సంఘ గ్రంథాలయానికి బి. డి. ఓ. శ్రీ నందుల వెంకట సత్యనూర్యానారాయణమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పన్నె బుల్లితిరపతిరాయుడు సభకు అధ్యక్షత వహించారు. సభను శ్రీ ఎం. గోపాలకృష్ణగోఖలే ప్రారంభించారు.

పరపతి సంఘం

పాలకొల్లు డిసెంబరు 1—ఎలేటిపాడు సేవా సహకార పరపతి సంఘం మహాజన సభ ఇటీవల జరిగినది. మహాజన సభలో కింది కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

శ్రీ పల్లంపల్లి మల్లికార్జునప్రసాద్ అధ్యక్షుడు. శ్రీయుతులు కర్రి శాంతారెడ్డి, పులగం సుందరరెడ్డి, ఇవటూరి పిచ్చయ్యశాస్త్రి, సత్తి పుల్లారెడ్డి, సత్తి లక్ష్మణరెడ్డి, సత్తి సుబ్బరెడ్డి— సభ్యులు.

11 వేలతో ట్రాఫిక్ సిగ్నల్

రాజమండ్రివైపు రైలు-రోడ్ బ్రిడ్జివద్ద ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 1— కొత్తగా గోదావరిపై నిర్మించిన రైలు, రోడ్ బ్రిడ్జి రాజమండ్రివైపు ఆప్రోచ్ వైడక్టువద్ద రోడ్ ట్రాఫిక్ సిగ్నల్‌కు హార్లిక్స్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ ఎ. ఆర్. బేడ్‌కర్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

పోలీసు ఎ.ఎస్.పి. శ్రీ జస్‌పాల్‌సింగ్ ప్రసంగిస్తూ ఈ ట్రాఫిక్ లైట్లు నెలకొల్పడానికి 11 వేల రూపాయల వ్యయం అయ్యిందని అన్నారు. ఈ మొత్తాన్ని విరాళం ఇచ్చినందుకు ఆయన శ్రీ బేడ్‌కర్‌కు, హార్లిక్స్ ఫ్యాక్టరీకి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రంక్‌రోడ్‌లోని దేవిచౌక్‌వద్ద, ఇన్నీసుపేటలోని కళ్యాణలింగేశ్వరస్వామి కూడా ఇదే నిదంగా ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు పెట్టాలని, వీటికోసం స్వచ్ఛంద సేవా సంస్థలకు తగిలు ప్రాణామని ఆయన చెప్పారు.

బాలికను అల్లరిచేస్తున్న యువకుల అరెస్టు

రైల్-రోడ్ బ్రిడ్జిపై బాలికను అల్లరి చేస్తున్న బోని మోహనరావు, నార్ల మోహన్‌రావు అనే ఇద్దరు యువకులను రెండవ టౌన్ పోలీసు ఎస్.ఐ. శ్రీ దామోదరరావు ఇటీవల అరెస్టుచేశారు. వారిని సెకండ్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా బోని మోహనరావుకు రెండు వారాలు శిక్ష, నార్ల మోహనరావుకు 25 రూపాయల జరిమానా విధించారు

జాతీయ సేవా పథకం

స్థానిక ప్రముఖ్య కళాశాలకు చెందిన నేషనల్ సర్వీస్ స్కీము విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శ్రీ పి.సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది.

బాలికల పొదుపు ఉద్యమ ఎత్తకం ప్రాంతీయ డైరెక్టరు శ్రీ ఎం. ప్రకాశం పాల్గొనుతారు. విద్యార్థులు పొదుపు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు జిల్లా పొదుపు శాఖ అధికారి శ్రీ ఎం రామరామారావు, శ్రీ టి. బాలసుబ్రహ్మణ్యం, అధ్యాపక ప్రభృతులు కూడా ప్రసంగించారు.

విద్యార్థులలో భిన్నవర్గాల మధ్య సవరం

నవంబర్ 30 వ తేదీన కొట్లాట జరిగిన కారణంగా లా కాలేజీని నిరవధికంగా మూసివేసినట్టు మద్రాసు వార్త.

త్రికాశవాణి

మంగళవారం, డిసెంబర్ 3

విజయవాడ

ఉ॥ 7-15 సంగీత శిక్షణ. 7-30 భక్తి పిల్మ్ సంగీతం. 7-45 సుబద్ధ సంగీత్. 8-20 వాకాల మువిరత్నం: వయొలిన్. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-05 సాకాల మునిరత్నం: వయొలిన్. 12-40 కార్మికుల కార్యక్రమము. 1-10 ఎనిడి ఎంటలు. 1-20 లలిత సంగీతం. 1-40 కదంబ కార్యక్రమం. సా॥ 5-30 హైదరాబాద్ వలె. 6-30 పురాణ కాలక్షేపం. 7-15 పంటపీయలు. 7-45 యువవాణి: లలిత సంగీతం. 8-00 భూత్రిత వంచాదం నాటిక. 8-30 యువవాణి. 9-15 పాట్ లైట్. 9-30 ఆంగ్ల కార్యక్రమం. 9-45 లలిత సంగీతం. 10-00 భీష్మ చరిత్ర కథా కాలక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-30 సంగీత సుధ. 7-45 చిత్ర సీమ. 8-20 విజయవాడ వలె. మ॥ 12-05 సంగీత సుధ. 12-20 హిందీ పాఠం. 12-40 కొత్తకుంట కార్యక్రమం. 1-10 చిత్ర సీమ. 1-30 వకతావాణి. సా॥ 5-30 ఎం. వేణుగోపాల్ నాదస్వరం. 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-45 అభిప్రాయ వేదిక. 8-00 నాటిక. 8-30 కర్ణాటక సంగీతం. 9-15 వార్తా గోష్ఠి. 9-45 ఫిల్మ్ ట్యూన్‌లు. 10-00 ఎం. వేణుగోపాల్: నాదస్వరం.

హైదరాబాదు—బి

ఉ॥ 8-0 కర్ణాటక సంగీతం. 9-00 శంకరా బెర్జీ. మ॥ 2-00 ఫిల్మ్‌గానే. 2-30 శ్రీలకు. సా॥ 5-30 హిందూస్థానీ సంగీతం. 7-05 కర్ణాటక సంగీతం. 9-00 ప్రభా అత్రే. 9-30 నైరంగ్.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం. 7-45 చిత్రగానం. 8-00 టి. కె. రాధాకృష్ణన్: వేణువు. వి. వేణురామయ్య: వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి మృదంగం. మ॥ 12-02 మాలిపి కస్తూరి రంగన్. 12-50 మెల్లిశై. 1-00 శ్రీలకు. 1-30 చిత్రగానం. 2-30 మాలిపి కస్తూరి రంగన్. 3-00 వయొలిన్. సా॥ 8-00 విద్యాశంకర్: వీణ. వి. శ్రీనివాసన్: మృదంగం. 9-15 తెందిలిర్: క్రొత్త పాటలు. 9-30 రూపకం. 10-00 సాహిత్య పన్యాసం.

మద్రాసు—బి

ఉ॥ 7-45 అకైక్షోలం ఎ. సుబ్బయ్య. మ॥ 1-30 ఫిల్మ్ సంగీతం: గానహరి. సా॥ 8-05 ఇలయభారతం. 8-25 చిత్ర గానం.

"మీరు రసాయనిక ఎరువులు ఎంత వేసారన్నది కాదు— అవి సరిగ్గా వేసారా అని!"

పరిమితుల సేద్యపు యూజమాన్యంలో కూడా పొదుపుగా వాడితే, అధిక దిగుబడి వస్తుంది. అదిగాక ఇతర సేద్యపు యాజమాన్యం అవసరమవుతుంటే, ఎక్కువ మోతాదుల్లో రసాయనిక ఎరువు వేసినా తక్కువ దిగుబడులే వస్తాయి.

గుర్తుంచుకోవలసిన ముఖ్యాంశాలు:

- మీ భూమికి కావలసిన రసాయనిక ఎరువు అవసరాలకోసం భూసార పరీక్ష చేయించండి. దీనివలన తక్కువ ఖర్చులో ఎక్కువ దిగుబడులు వస్తాయి. మీ జువారీ విక్రేతలో కలబోసుకోండి మీ భూమి యొక్క సారాన్ని జువారి వ్యవసాయ పరిశోధన కార్యాలయంలో ఉచితంగా పరీక్ష చేయించుకోండి—ఇది వ్యవసాయదారుల కోసం ఒక పునాదిపై పేజ.
- వచ్చిరాల్లు ఎరువు, కంపోస్టు, చీకిన పెంట—వీటిని బాగా లాభదాయకంగా వినియోగించుకోండి. పప్పు దినుసుల పంటలు పెంచటం, క్రిమి సంబంధమైన పరాన్నజీవులలో సాగుచెయ్యటం వల్ల భూసారం పెరిగి, రసాయనిక ఎరువుకు అవసరం తగ్గుతుంది.
- అధిక దిగుబడినిచ్చే విత్తనాలను వాడండి.
- లభ్యమయ్యే నీటిని లాభదాయకంగా వాడండి.
- రసాయనిక ఎరువుల వేసే పద్ధతులు, తడులు, నీటికి సంబంధించిన సూచనలను శ్రద్ధగా పాటించండి.
- కలుపు తీసి పంటను కాపాడండి. క్రిమి కీటకాల నుంచీ, తెగుళ్ళ నుంచీ మీ పంటను రక్షించండి.
- పంట కోసే విధానం పరిమితులకు అనుగుణంగా చేయండి.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లీ, నాగపూర్, పూనా, సికింద్రాబాద్

JAI KISAAN

టి ఎంటాక్—ZUA.35-140 TL(R)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు: ప్రాజెక్టు వింగ్

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్: పి.డబ్ల్యు.డి. యన్.యస్. కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట

చిట్ టెండరు నోటీసు నెం. 6/74-75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు పి డబ్ల్యు. డి. I. II & III రోడ్డు కంట్రాక్టర్ల నుంచి ప్రసిద్ధిచెందిన సంస్థలనుంచి 20-12-74 తేదీ సా॥ గం. 4-00 ల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు అప్పటికి హాజరుగావున్న కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	పని యొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్ 1½%	కాంట్రాక్టు పత్రాలకు చెల్లించవలసిన డిపాజిట్	కంట్రాక్టు కాలం	కంట్రాక్టు పద్ధతి
		రు.	రు.			
1	బ్లాకు నెం. 19లో-వల్లాపూర్ మైనర్ డిస్ట్రిబ్యూటింగ్ కి. మి % నుంచి కి. మి 3/0 వరకు (మై % నుంచి మై 1-7-025 వరకు) ఎర్త్‌వర్క్ ఎక్స్‌కావేషన్	1,10,000/-	1650/-	30/-	6నెలలు	L.S.
2.	బ్లాకు నెం. 19లో- 19 వ డిస్ట్రిబ్యూటరీ - కి మీ. 0.30 నుంచి కి.మి 1.60 మై 0/1 + 330 నుంచి మై 1/0 వరకు ఎర్త్ ఎక్స్‌కావేషన్	90,000/-	1,350/-	30/-	6నెలలు	L.S.
3	16+17 వ బ్రాంచి కెనాల్ కి.మీ 8.63 (మై 6/3+090) వద్ద సైఫాన్ అక్విడెక్టు నిర్మించుట.	52,600/-	790/-	30/-	6నెలలు	L.S.
4	19వ బ్రాంచి కెనాల్ యొక్క కి.మీ. 1.97 (మై 4/7+050) వద్ద అండర్ టన్నెల్ నిర్మించుట	67,900/-	1020/-	30/-	6 నెలలు	L.S.

ఎన్నిక అయిన టెండరుదారు ఎర్నెస్టుమనీకి అదనంగా ఎస్ ఎస్ డి. మాదిరి అగ్రిమెంటు అరాదు సమయంలో 2/3 వంతు ఎర్నెస్టుమనీకి సమానమైన మొత్తమునకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి.

టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు 12-12-74 వరకు తీసుకొనబడును. ఆ తేదీ తర్వాత చేరు దరఖాస్తులు సాధారణముగా పరిశీలించబడవు. 13-12-74 తేదినుంచి 16-12-74 తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజనీరు ఎస్.ఎస్. సర్కిల్ జగ్గయ్యపేట కార్యాలయమునందు, కార్యాలయమా పని చేయు గంటలలో టెండరు షెడ్యూళ్ళు సప్లయి చేయబడును. పైన తెల్పిన స్టేట్‌మెంటులో తెలియపరచబడిన టెండరు షెడ్యూళ్ళు ఖరీదు (వాపసు చేయబడనిది) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేట చెల్లింపు అయ్యేలా పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, ఎస్ ఎస్ ప్రాజెక్టు జగ్గయ్యపేటవారి పేర డ్యాంకు డ్రాఫ్టు ద్వారా తీసుకొని దరఖాస్తులతోపాటు జతపరచి ఎంపికలయినను పి. డబ్ల్యు డి కంట్రాక్టుదారులుగా రిజిస్టరు అయినట్లు మావు దాఖలా ఎత్రపరచి కూడా దరఖాస్తులతోపాటు దాఖలు చేయవలెను. ప్రత్యేకంగా కోరనిదే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా ఎంపబడవు. పోస్టు ద్వారా పొందగోరువారు సెట్ ఒకటికి రు. 5/-లు (అయిదు రూపాయలు మాత్రము) అదనంగా చెల్లించాలి. టెండరు షెడ్యూళ్ళు రిజిస్టరులో పోయినను లేదా ఆలస్యంగా చేరినను దిగువ సంతకము దారు ఎట్టి బాధ్యత వహించదు.

చీఫ్ ఇంజనీర్ ఎస్. ఎస్ ప్రాజెక్టు వారి పేర 50 000/-లు స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్‌గా డిపాజిట్ చేసివున్న కంట్రాక్టరులు తెలియపర్చబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ 2/3 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట వారు రిజర్వు చేసుకొని వున్నారు.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్
యస్. యస్. సి. సర్కిల్, జగ్గయ్యపేట.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

APSRTC

సవరణ

వ. నెం.	స్కీము నెం	దినపత్రిక పేరు	ప్రకటన తేదీ	కాలం టిపరెన్స్	దినపత్రికలో తప్పుగా ప్రకటింపబడినది	దిన పత్రికలో తప్పుకోవలసినది
1.	49/74	ఆంధ్రజ్యోతి	9-11-74	షెడ్యూలు II అయిటంనెంబర్లు 4 & 5 ఎదురుగా	పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్‌లాపింగ్ అయిన రూట్లలో	పూర్తిగా ఓవర్‌లాపింగ్ అయిన రూట్లలో.
2.	73/74	"	11-11-74	నోటు నెం. 4	ఉద్దేశింపబడినరూటును పాక్షికంగా ఓవర్‌లాపిచేయు అట్టిరూటు లేక రూటులకు సంబంధించిన వాటిలో ప్రస్తుతం స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్నవారికి	ఉద్దేశింపబడిన రూటును 8 కి. లో కంటె మించని ఓవర్‌లాప్ చేయు అట్టి రూటు లేక రూటులకు సంబంధించిన వాటిలో ప్రస్తుతం స్టేజి క

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ
ఆపరేషన్ సర్కిల్, విజయవాడ

చిరునామా మార్పు ప్రకటన

డోర్ నెం. 7-12-80 లక్ష్మీటాకీసు రోడ్డు, రేపల్లెలో ప్రారంభించబడు ఎల్క్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు, కొత్తపాలెంవారి వీధిలో డోర్ నెం. 10-13-87 గల బిల్డింగ్‌లో (పద్మావతి టాకీస్ దగ్గరలో) ప్రారంభించబడినది.

రేపల్లె. 1-12-74 }

కె. గౌరీశంకరం,
సూపరింటెండింగ్ ఇంజనీరు.



GRAMS: PRECISION Phone: 74259

శ్రీ దుర్గా డీసెల్ హౌస్

ఆదరైజ్డు మైకో-బాష్ సర్వీస్ సెంటర్
గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-520002.

పెర్కిన్సు (P 6-354) రాకెట్ ఇంజన్ పంపులు ఓవర్‌హాల్ చేసి మా వద్దనున్న స్పెషల్ ఎక్విప్‌మెంటుతో టెస్టింగ్ చేయుచున్నాము. పంపు లోపటి స్పేరుపార్టులు మావద్ద మైకో కంపెనీ ధరలకు లభించును. రాకెట్ ఇంజన్ల సెల్ఫు మోటార్లు, డైనమోలు, కటవుట్‌లు రిపేరుచేసి బాష్ మిషన్లపై టెస్టింగ్ చేయబడును.

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

బహుమానము 24 మొదటి బహుమతి: ఒక రాజదూత్ మోటార్ సైకిల్ లేదా మొత్తంగలనమూనా టెలివిజన్ సెట్టు. 2 వ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటోమేటిక్ కెమెరా. 3వ బహుమతి: (100) 'బోయో' జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డు ట్రాన్సిస్టరు ధర:రు.280/-లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం శాశ్వతమైనది.

7	6	11
12	8	4
7	10	9

ఎంట్రీ ఫీజు లేదు; తెల్లకాగితంపై పై విధముగా తొమ్మిది భాగీ గడులను వేసి. 5 (అయిదు) నుంచి 13 (పదమూడు) వరకు ఏల అంకెలను నిలుపుగా. అడ్డంగా. అయిమూలగా ఎటుకూడినా మొత్తం 27 (ఇరవైఏడు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై భాగీ గడులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ. ప్యాకింగ్. లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. వలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ: 21-12-74 వలితం తేదీ: 22-12-74

Director-GLOBAL AGENCIES(AJ-27)P.O.Box No. 1109, Delhi-6

సి.ఐ.ఎ, తదితర గూఢచారి సంస్థల చర్యలు

అలీన దేశాలకు అమెరికా మాజీ ఉద్యోగి సూచన

న్యూఢిల్లీ డిసెంబర్ 1—అలీన దేశాలు గూఢచారి చర్యలకు అతీతమైన దేశాలుగా ప్రకటించుకొని, సి.ఐ.ఎ, కె.జి.బి. వంటి గూఢచారి సంస్థలు పనిచేయకుండా చూసుకోవాలని అమెరికా విదేశాంగశాఖ మాజీ అధికారి జాన్ మార్క్స్ సూచించారు. ఇటీవల వెలువడిన "సి. ఐ. ఎ. గూఢచారి చర్యలు" అనే పుస్తకానికి ఆయన సహరచయిత.

ప్రభుత్వాలకు కూలిద్రోసే అధికారం అమెరికాకు వున్నదన్న ప్రెసిడెంట్ ఫోర్డ్ సి. ఐ. ఎ. డైరెక్టర్ కాల్బీ ప్రకటనలను ఆయన న్యూయార్క్ టైమ్స్‌లో వ్రాసిన వ్యాసంలో ప్రస్తావించి, సర్వ స్వతంత్రమైన ఏ దేశమైనా దీనిని ఎందుకు సహించాలని ఆయన ప్రశ్నించారు. అంతేకాక సి. ఐ. ఎ. విద్రోహ చర్యలనుంచి తప్పుకునేందుకు ఒక దేశం ఏ విధమైన చర్య గైకొనగలదోకూడా ఆలోచించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

ఇండియాలో పత్రికా స్వేచ్ఛ

పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుని ప్రకటన

పాట్నా, డిసెంబరు 1— ఇండియాలో పత్రికల స్వేచ్ఛకు ఎట్టి భంగం లేదని. స్వాతంత్ర్యం అనంతరం ఎలాగ వుందో ఇప్పుడూ అదేవిధంగా వున్నదని. రాజ్యాంగం హామీ యిచ్చిన పత్రికా స్వేచ్ఛలో ఎట్టి లోపం లేదని అఖిలభారత పత్రికా సంపాదకుల సంఘపు అధ్యక్షుడు శ్రీ బిజీ నందన్ ఆజాద్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఇండియా, మలేషియా, ఇండోనేషియా ఫిలిప్పీన్స్‌లో ఇటీవలవరకు పత్రికా స్వాతంత్ర్యం వుండేదని. కాని ఇటీవల ఆ దేశాలలోని ప్రభుత్వాలు పత్రికల వ్యవహారాలలో ఏదో విధంగా జోక్యం చేసుకుని స్వేచ్ఛను అరికడుతున్నాయని అంతర్జాతీయ పత్రికా సంస్థ అధ్యక్షుడు ఇటీవల చేసిన వ్యాఖ్య విస్మయకరంగాను, బాధ్యతారహితంగాను వున్నదని ఆయన ప్రకటనలో విమర్శించారు.

32 దేశాలకు ఆహార ధాన్యాల సరఫరా

రోమ్ సమావేశం నిర్ణయం

రోమ్, డిసెంబర్ 1— 32 దేశాలకు 73 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా చేయడానికి ప్రపంచంలో ధాన్యం ఎగుమతిచేసే దేశాలు అంగీకరించాయి. అయితే, ఈ వ్యయాన్ని ఎలా భరించాలన్న విషయమై ఆ దేశాల మధ్య అంగీకారం కుదరలేదు.

సమితి ఆహార, వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బోర్లాగ్ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సమస్యను డిసెంబర్‌లో న్యూయార్క్‌లో జరగనున్న సమావేశంలో పరిష్కరించగలమని అన్నారు.

రోమ్ సమావేశం వల్ల నిర్మాణాత్మక ఫలితాలు సంభవించాయని ఆయన అన్నారు అయితే, ఇందుకు కొంత వ్యవధి పట్టగలదని. అయితే, ఈ లోపుగా ఈ సమస్యను సత్వరమే పరిష్కరించవలసి వుంటుందని ఆయన అన్నారు.

అమెరికా వైఖరి

వాషింగ్టన్, డిసెంబర్ 1— వచ్చే పంట గురించి పూర్తి వివరాలు అందే వరకు ప్రపంచ దేశాలకు ఆహార పదార్థాల సహాయాన్ని గురించి విన్నయాలు గైకొనరాదన్న అభిప్రాయాన్ని ఫోర్డ్ ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

అమెరికా ఆహార సహాయాన్ని పెంచాలన్న వాదనల గురించి ప్రశ్నించగా అమెరికా ఆహార సహాయం పెరుగుతుందని. అయితే, ఎంతవరకు పెరుగుతున్నదో చెప్పజాలమని వైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు.

ఇండియాకు 37 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరమని అంచనా

రోమ్, డిసెంబర్ 1— వచ్చే ఎనిమిది నెలలలోను ఆహారం కొరతను ఎదుర్కొనడానికి ఇండియాకు 37 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అవసరంకాగలవని మొన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో అందనా వేశారు.

కర్ణాటక కాంగ్రెసు శిక్షణ శిబిరం

రేపే కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ బారువాచే ప్రారంభం

బెంగుళూరు, డిసెంబర్ 1— ఇక్కడికి 95 కిలోమీటర్ల దూరంలో వున్న దొడ్డబళ్ళాపూర్‌లో డిసెంబరు మూడవ తేదినుంచి నాలుగురోజులపాటు కాంగ్రెసు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారు. కర్ణాటక మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శులు ఈ శిబిరానికి హాజరౌతారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారు. కేంద్ర మంత్రులు శ్రీ డి. పి. దార్. శ్రీ పి. సుబ్రహ్మణ్యం. శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఈ శిబిరంలో ప్రసంగిస్తారు.

దేశ రాజకీయ పరిస్థితిని అధ్యయనం చేసి, పార్టీ భావికార్యక్రమాన్ని నిర్ణయించడానికి పార్టీ కార్యకర్తలకు అవకాశం కల్పించడం ఈ శిబిరం ప్రధానోద్దేశం.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరికి 67 కోట్ల ఋణ సహాయం

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1—సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఆధునికీకరణ. విస్తరణ నిమిత్తం ఇండియాకు 67 కోట్ల రూపాయల మేరకు ఋణ సహాయం చేయాలని ప్రపంచం బ్యాంకి అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిర్ణయించింది.

రోజుకు వెయ్యి టన్నుల అమ్మోనియా, వెయ్యి టన్నుల యూరియా ఉత్పత్తికి ఒక ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ సహాయం అందజేస్తున్నారు.

నల్లమందు అక్రమ రవాణాదారుల ప్రతిజ్ఞ

వ్యాపారం విడిచిపెట్టాలని నిర్ణయం

హెగా, డిసెంబరు 1— హెగా సబ్ డివిజన్‌లోని అజిలబాల్ గ్రామానికి చెందిన నల్లమందు, సారాయి అక్రమ వ్యాపారం చేసే 50 మంది ప్రముఖ వ్యక్తులు, దొంగ వ్యాపారం త్యజించాలని మొన్న ప్రతిజ్ఞ తీసుకున్నారు.

గురునానక్ జన్మదినోత్సవం పండుగ్యంగా వారు గురు గ్రంథ సాహెబ్ గ్రంథం ఎదుటవారు ప్రమాణం చేశారు.

జిల్లా పోలీసు అధికారి ఎదుట ఈ కార్యక్రమం జరిగింది. వారిపై వున్న కేసులను ఉపసంహరించుకోగలమని అయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని పలువురు గ్రామస్థులు హర్షాతిరేకంగా తిలకించారు.

బాదాపు 500 మంది కాలేజి విద్యార్థులు నవంబర్ 27 వ తేదీన అధిక ధరలవల్ల నిరసనగా తమ తరగతులను బహిష్కరించి, ప్రదర్శన జరిపిన సందర్భంలో రెండుచోట్ల రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినట్లు బెంగుళూరు వార్త.

దక్షిణ బొంబాయిలో యువతి దుర్మరణం

హత్య అనుమానంపై పోలీసుల దర్యాప్తు

బొంబాయి, డిసెంబర్ 1— దక్షిణ బొంబాయిలోని కొలాబాలోగల ఒక భవనం అవరణలో 30 ఏళ్ళ వయస్సుగల యువతి మృతదేహాన్ని రక్తపు మడుగులో పడి వుండగా మొన్న తెల్లవారుజామున కనుగొన్నారు.

భవనం ఆవరణ అంతస్తులో పుంటున్న ఒక విదేశీ ఇంజనీరు అపేమ తీసుకువచ్చినట్లు పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

రాత్రి 1-30 గంటలకు భవనంపైనుంచి ఏదో బరువైనది క్రింద పడిన ధ్వని విన్నానని వాచ్‌మెన్ పోలీసులకు తెలియచేశాడు. అతను వెళ్ళి చూడగా అర్ధనగ్నంగా వున్న యువతి మృతదేహం రక్తంలో పడివుంది.

పోస్ట్‌మార్టమ్ నిమిత్తం పోలీసులు దేహాన్ని తీసుకువెళ్ళారు. హత్యానేరంపై కేసు నమోదు చేయడం జరిగింది.

ఆ యువతి ప్రమాదవశాత్తు క్రింద పడిందా లేక బలవంతంగా ఎవరైనా త్రోసివేశారా అనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆమె దుస్తులుకూడా మృతదేహం సమీపంలోనే లభించాయి.

దేవాలయం వద్ద త్రొక్కిసలాటలో ఇద్దరి మృతి

అహ్మదాబాద్ సమీప గ్రామంలో దుర్ఘటన

అహ్మదాబాద్, డిసెంబర్ 1— ఇక్కడకు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ దేవాలయం వద్ద త్రొక్కిసలాటలో ఇద్దరు మధ్య వయస్కులైన స్త్రీలు మరణించారు. మరి 50 మందికి గాయాలు తగిలాయి

చంద్రగ్రహణం పండర్భంగా దైవదర్శనం నిమిత్తం వేల సంఖ్యలో భక్తులు వచ్చారని. ఆలయం బయట కూర్చువివున్న వారిపై గుంపువచ్చి మీదపడిందని పోలీసులు చెప్పారు. తీవ్రంగా గాయాలు తగిలిన ఇద్దరిలో ఒకరిని బరోడా ఆసుపత్రిలోను, మరొకరిని అహ్మదాబాద్ ఆసుపత్రిలోను చేర్చారు.

'పసికందుల పెన్నెలచిందులు'

శ్రీ గిరిజా గైడ్సు

రచన: శ్రీ బి. శోభనాచలం
3, 4, 5 తరగతులకు
ప్రతి గైడునందు
అన్ని సబ్జక్టు ఉంటాయి!
వెల: రు. 2-50; 2-75; 3-50

ఇండియా-రుమేనియా వాణిజ్య ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— ఇండియా, రుమేనియాలు నిన్న 1975 వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. సాలుసరిన 113 కోట్ల వాణిజ్య లక్ష్యాన్ని ఈ ఒప్పందంలో నిర్దేశించారు.

రుమేనియాకు ఈ ఒప్పందం కింద ఎగుమతి చేసే సరుకులలో ఇనుప ఖనిజం కాఫీ. సూదివస్త్రాలు. మందులు. యంత్ర పరికరాలు. డీజెల్ ఇంజన్లు. రైల్వేభాగాలు వున్నాయి.

ఇండియా రసాయన ఎరువులు, పెట్రోలు, డ్రిల్లింగ్ సామగ్రి, ఉక్కు వస్తువులు. ఎలక్ట్రానిక్ పరికరాలు మున్నగు వాటిని దిగుమతి చేసుకుంటుంది.

నవంబరు 21 నుంచి రుమేనియా,భారత అధికారులమధ్య జరిగిన ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది.



ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి

గ్రొమార్ 28-28-0 గ్రొమోర్ 14-35-14

అధిక దిగుబడి వంగడాలనే ఎల్లప్పుడూ పండించండి.

coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, నరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003.

AJYARS.CP.503

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు: ప్రాజెక్టు వింగ్
ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.,
ఎన్. ఎస్. కెనాల్స్ సర్కిల్, తేకులపల్లి, ఖమ్మం పోస్టు.

టెండరు నోటీసు

నెం. 4/74-75 తేదీ 25-11-74 నెం. DB/W/30/IV/1987 M తేదీ 25-11-74

దిగువ తెలియపర్చబడిన పనులకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి సూపరింటెండింగ్ ఇంజనీరు. పి.డబ్ల్యు.డి. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్ సర్కిల్ వారిచే 31-12-74 తేది గం. 15-00 ల వరకు వారి కార్యాలయము నందు తీసుకోబడి తిరిగి అదేరోజు గం. 16-00 లకు తెరువబడును.

వ. నెం.	పని యొక్క పేరు	పరియొక్క సుమారు విలువ లక్షలలో	కంట్రాక్టు వర్గము	ఎర్నెస్టుమనీ డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయు కాలము	టెండరు దస్తావేజు తీసుకొనుటకు ఆఖరు తేదీ	టెండర్లు తెరచు తేదీ
		రు.		రు.	రు.			
	రీచ్‌కొరకు ఎర్త్‌వర్కు ఎక్స్‌కవేషన్							
1)	కి. మీ. 159.32 నుంచి కి. మీ. 160.93 (పై 99/0 నుంచి పై 100/0) వరకు	8.88	L.S.	13.300/-	50.00 + 2.13 S.T.	12 నెలలు	క్లాసు II మరియు అపైన	
2)	కి. మీ 160.93 నుంచి కి. మీ. 162.54 (పై 100/0 నుంచి పై 101/0) వరకు	8.30	L.S.	12.500/-	50.00 + 2.13 S.T.	12 నెలలు	క్లాసు II మరియు అపైన	
3)	కి మీ. 162.54 నుంచి కి. మీ. 164.15 (పై 101/0 నుంచి పై 102/0 వరకు)	10.50	L.S.	15.800/-	50.00 + 2.13 S.T.	12 నెలలు	క్లాసు II మరియు అపైన	
4)	కి. మీ. 164.15 నుంచి కి. మీ. 165.76 (పై 102/0 నుంచి పై 103/0 వరకు)	9.75	L.S.	14.700/-	50.00 + 2.13 S.T.	12 నెలలు	క్లాసు II మరియు అపైన	

1. టెండరు డాక్యుమెంట్లు ఖరీదుగా. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌ల ద్రాఫీలో దేనిలోనైనా పే & అక్కౌంట్సు ఆఫీసర్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తేకులపల్లి (ఖమ్మం జిల్లా) వారిపేర తీసుకున్న డ్రాఫ్టు సహా టెండరు డాక్యుమెంట్లు సక్రమ చేయుటానికి దరఖాస్తులు 18-12-1974 తేదీ వరకు అంగీకరించబడును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు జతపరచని దరఖాస్తులు లేదా 18-12-1974 తేదీ తర్వాత చేసిన దరఖాస్తులు తిరస్కరించబడును. టెండరు డాక్యుమెంట్లు 23-12-1974 తేదీ నుంచి 27-12-1974 తేదీ వరకు కార్యాలయము ఏరోజునైనా కార్యాలయము పని గంటలలో లభించును

టెండరు డాక్యుమెంట్లు స్వయంగా లేదా వారి అధికారయుత ఏజెంట్లద్వారా పొందవచ్చును. దరఖాస్తులలో ప్రత్యేకముగా కోరనిదే టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు పొందగోరువారు. ప్రతిపనికి చెల్లించే టెండరు డాక్యుమెంట్ ఖరీదులోపాటు అదనంగా రు. 5/- (అయిదు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. పోస్టుద్వారా పంపబడినవుడు టెండరు డాక్యుమెంట్లు పొయినను లేదా ఆలస్యంగా చేరినను సూపరింటెండింగ్ ఇంజనీర్. పి. డబ్ల్యు.డి. నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, తేకులపల్లి వారు బాధ్యత వహించరు.

2. ఎట్టివర్గీకరణలోను టెండరు షెడ్యూళ్ళ ఖరీదు వాపసు ఇవ్వబడదు.

3. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండరులను పాక్షికంగాను లేదా పూర్తిగాను తిరస్కరించే అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి. నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్. తేకులపల్లి వారు రిజర్వు చేసుకొని వున్నారు.

4. టెండరుదారు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ టెండరుతోపాటు జతపరచవలయును.

5. చీఫ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి. నాగార్జునసాగర్ కెనాల్స్ వారితో రు. 50 000/- లంపసం సొమ్ము డిపాజిట్ చేసి మరియు నిర్ణీత వారములో అవసరమైన బాండ్ వ్రాసిఇచ్చిన టెండరుదారు ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లింపులో రాయితీ పొందవచ్చు. అనగా మైనర్కాంట్రాక్టు ఎర్నెస్టుమనీ డిపాజిట్ రెండువేల 2/3 వంతు మాత్రమే చెల్లించవలసి వుంటుంది.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తేకులపల్లి (ఖమ్మం జిల్లా) వారిపేర డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించాలి.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి (A/C).
ఎన్.ఎస్. కెనాల్స్ సర్కిల్. తేకులపల్లి

25-11-1974
తేకులపల్లి }

చిట్ టెండరు నోటీసు నెం. 3608-M/Dated 16-11-1974

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను పిలువబడిన టెండరు దిగువ తెలియపర్చబడిన తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి ప్రతి అయిటమునకు ఎదుటగా తెలియపర్చబడిన తేదీలలో మ॥ గం. 3-00 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు. పి.డబ్ల్యు.డి. అనంతపురం సర్కిల్, అనంతపురంవారిచే తీసుకోబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	కంట్రాక్టు వర్గము	డిపాజిట్ మొత్తము	టెండరు ఫారము	దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ	టెండర్ డాక్యుమెంట్ తెరచు తేదీ	టెండరు తెరచుతేదీ	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు (ఎట్టిపరిస్థితులలో నూ వాపసు చేయబడదు)
1	2	3	4	5	6	7	8	9	10
1.	కర్నూలు జిల్లా, ఆదోని తాలూకా పల్లూర్ (వి) సమీపమున క్వాతువంకపై రిజర్వాయరు ఏర్పాటు చేయుట.	I & II	రు.17.000(పదిహేడువేల రూపాయలు మాత్రమే)	8 మామూలు 8 సబ్సిడీ	L.S.	17-12-74	21-12-74 నుంచి 28-12-74 వరకు	2-1-1975	1. 2 3 అయిటములకు (1) టెండరు షెడ్యూళ్ళు ఖరీదుకుగాను "P.W III OR" హెడ్ ఆఫ్ అకౌంటు కింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పి డబ్ల్యు. డి. ఎం.వి. డివిజన్. నంద్యాల వారికి జమ అయ్యేలా రు. 40/- (నలభై రూపాయలకు మాత్రమే) అవుతలను. (2) "040 జనరల్ సెర్వీస్ టాక్స్"కు గాను రు1-60/- (ఒక రూపాయి అరువది పైసలు మాత్రము) అవుతలను.
2.	కర్నూలు జిల్లా, ఫోన్ తాలూకా అంజనంత (వి) సమీపమున కొత్తచాంట్ ఏర్పాటు చేయుట.	I & II	రు 15.000(పదిహేను వేల రూపాయలు మాత్రమే)	8 మామూలు 8 సబ్సిడీ	L.S.	17-12-74	21-12-74 నుంచి 28-12-74 వరకు	2-1-1975	
3	కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ తాలూకా పట్టంనంద్ల చెరువు (వి) సమీపమున భవిష్యత్ నిధిపై రిజర్వాయరు ఏర్పాటు చేయబడి (మిగిలిన పనులు) సబ్ వర్క్సు:- పండ. హెడ్ స్లూయిస్ మరియు పక్షయి దాసల్.	I & II	రు. 24 000(ఇరువదినాలుగు వేల రూపాయలు మాత్రము)	8 మామూలు 8 సబ్సిడీ	L.S.	27-12-74	1-1-75నుంచి 7-1-75 వరకు	10-1-1975	
4.	అనంతపురం జిలా రాయదుర్గ తాలూకా మరిశేత H/O పాలబుట్టి (వి) సమీపమున పంకపై బాంకు నిర్మించుట.	I & II	రు. 29.600(ఇరవైతొమ్మిదివేల ఆరువందల రూపాయలు మాత్రము)	8 మామూలు 8 (సబ్సిడీ)	L.S.	27-12-74	1-1-75 నుంచి 7-1-75 వరకు	10-1-75	అయిటములు 4 నుంచి 6 వరకు (1) టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకుగాను "P.W.III. O.R." హెడ్ ఆఫ్ అకౌంట్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పి. డబ్ల్యు. డి. అనంతపురం డివిజన్. అనంతపురం వారికి జమ అయ్యేలా రు. 40/- (నలభై రూపాయలు మాత్రము) అవుతలను. (2) "040 జనరల్ సెర్వీస్ టాక్స్"కు గాను రు. 1-60 (ఒక రూపాయి అరువది పైసలు మాత్రము) అవుతలను.
5.	అనంతపురం జిల్లా గుత్తి తాలూకా పసుదుర్ (వి) సమీపమున పుట్లేటి పంకపై రిజర్వాయరు నిర్మించుట.	I & II	31.800(ముప్పయి ఒక్కవేయి ఎనిమిదివందలు మాత్రము)	8 మామూలు 8 (సబ్సిడీ)	L.S.	27-12-74	1-1-75 నుంచి 7-1-75 వరకు	10-1-75	
6.	అనంతపురం జిల్లా, గుత్తి తాలూకా ఉరవకొండ (వి) సమీపమున ప్రీ బడ్ బాంకు పూర్వస్థితికి తెచ్చుట.	I II & III	రు 6 000(అరువేల రూపాయలు మాత్రము)	15 మామూలు 8 (సబ్సిడీ)	L.S.	12-12-74	16-12-74 నుంచి 23-12-74 వరకు	27-12-74	

1. టెండరు షెడ్యూలు కొరకు పంపులోనే ప్రతి అభ్యర్థన పత్రముదోపాటు పైనతెలిపిన తరగతికి కంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ అయినట్లుగాచూపు కరుణాన పత్రము జత పరచి పంపవలయును.

2. షెడ్యూళ్ళు ఈ కార్యాలయము నుంచి స్వయంగా లేదా వారి అభ్యర్థి ఏజెంట్ల ద్వారా పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పొందగోరువారు టెండరు షెడ్యూళ్ళ ఖరీదుతో పాటు పోస్టేజి ఛార్జీలుగా రు. 4/- (నాలుగు రూపాయలుమాత్రము) అదనంగా చెల్లించాలి.

(సం) పి. వి. కృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి.
అనంతపురం సర్కిల్, అనంతపురం.

769/Advt/74—23-11-74

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.